**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

సంపుటి : 03 సంచిక : 128 ఎడిటర్ : వేణు గోపాల్ రెడ్డి పేజీలు : 08, వెల రూ. 2రూ/ శనివారం - 07 - డిసెంబర్- 2024


## ఏపీలో రూ.1,046 కోట్లతో.. నిర్మాణ దశలో 18 ఫ్లైఓవర్లు

**వచ్చే ఏడాది జనవరి, ఫిబ్రవరిలోగా కొన్ని ఫ్లైఓవర్ నిర్మాణాలు పూర్తి చేయాలని లక్ష్యం**

**కేంద్ర రోడ్లు, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ పార్లమెంట్ సమావేశాల్లో ప్రకటన**



అమరావతి, : ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్రం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. ఇదే విషయాన్ని కేంద్ర రోడ్లు, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ లోక్ సభలో వెల్లడించారు. వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చిన నితిన్ గడ్కరీ.. ఏపీలో 18 చోట్ల ఫ్లైఓవర్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఇందులో ఏయే ఫ్లైఓవర్ ఏ దశలో ఉందనే వివరాలను వెల్లడించారు. వచ్చే ఏడాది జనవరి, ఫిబ్రవరిలోగా కొన్ని ఫ్లైఓవర్ నిర్మాణాలను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి చెప్పారు. మరికొన్నింటికి బిడ్లు ఆహ్వానించాల్సి ఉందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న రహదారి ప్రాజెక్టుల గురించి కేంద్ర రోడ్లు, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ పార్లమెంట్ సమావేశాల్లో ప్రకటన చేశారు. లోక్‌సభలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చిన నితిన్ గడ్కరీ.. ఏపీలో కేంద్రం చేపడుతున్న రహదారి ప్రాజెక్టుల పరిస్థితిని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో రూ.1,046 కోట్లతో జాతీయ రహదారులపై

## వాళ్ల వెన్నులో వణుకుపుట్టాలి.. సీఎం రేవంత్ మాస్ వార్నింగ్



డ్రగ్స్‌పై కాలేజీలు, స్కూళ్లలో అవగాహన కల్పించాలని సూచించారు.

పిల్లల భవిష్యత్ పట్ల పాఠశాల యాజమాన్యాలు బాధ్యతగా ఉండాలని అన్నారు.

హైదరాబాద్: తెలంగాణలో గంజాయి, డ్రగ్స్ అరికడుతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. డ్రగ్స్ రవాణాదారులు

## టెక్నాలజీ - ఇన్నోవేషన్ పైనే ఫోకస్



**అవే అభివృద్ధికి ప్రధాన వనరులు**

**నాలెడ్జ్ హబ్‌గా ఏపీని నిలపడమే లక్ష్యం**

**డీప్ టెక్ ఇన్నోవేషన్ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు**

విశాఖ, : విశాఖపట్నంలోని నోవాటేల్ వేదికగా జిఎఫ్ఎస్‌టి (గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైనబుల్ ట్రాన్స్ఫర్మేషన్) సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డీప్ టెక్/గొవ్ టెక్ ఇన్నోవేషన్ కాంక్లేవ్ 2024 శుక్రవారం ఉదయం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. షేపింగ్ ది నెక్స్ట్ ఎరా ఆఫ్ గవర్నెన్స్ అనే కాన్సెప్ట్ తో ఒక రోజు సదస్సును నిర్వహిస్తున్నారు. సదస్సులో వివిధ అంశాలపై 5 సెషన్లుగా జరిగే ఆయా రంగాల్లో నిపుణులతో చర్చలు నిర్వహిస్తారు. టెక్నాలజీ, కొత్త ఆవిష్కరణలతో మెరుగైన పాలన అందించడం, ప్రజల తలసరి ఆదాయం పెంచడం వంటి అంశాలు సదస్సు అజెండాగా చేర్చారు. ఈ సదస్సుకు భారతదేశంతో పాటు విదేశాల నుండి సుమారు 400 మంది డెలిగేట్స్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మాజీ చీఫ్ సెక్రటరీ జి ఎఫ్ ఎస్ టి ఉపాధ్యక్షులు ఎస్.పి.టక్కర్, జి ఎఫ్ ఎస్ టి డైరెక్టర్ చెరుకూరి కుటుంబరావు, ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్, తోపాటు పలువురు ఐటీ సంస్థల ప్రతినిధులు, మంత్రులు, శాసనసభ్యులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ విజన్ 2047పై ఫోకస్ పెట్టామని, ప్రస్తుతం ప్రపంచంలో ఎక్కడైనా సాంకేతికతపైనే చర్చ జరుగుతోందని, సాంకేతికతలో అనేక నూతన మార్పులు వచ్చాయని, సాంకేతికత అంశంపై గతంలో అనేక సదస్సులు నిర్వహించామని అన్నారు. మన జీవితంలో సాంకేతికత అనేది ఒక భాగంగా మారిందని సీఎం వ్యాఖ్యానించారు. సాంకేతికత అనేది భారత్‌లోనే ఉందని, ఆధార్ అనుసంధానంతో అన్ని వివరాలు తెలుస్తాయని, రాష్ట్రం సాంకేతికతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. నూతన సాంకేతిక ఆవిష్కరణలకు ఇతర దేశాలు పోటీపడు తున్నాయన్నారు. 1995లో హైదరాబాద్‌లో ఐటీ అభివృద్ధికి కృషి చేశామని, పీపీపీ పద్ధతిలో హైటెక్ సిటీ నిర్మాణం చేశామన్నారు. ప్రస్తుతం డ్రోన్లు కీలకంగా మారాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహ నమూనా విడుదల..



రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహ నమూనాను శుక్రవారం విడుదల చేసింది.

ఇరవై అడుగుల ఎత్తులో తెలంగాణ తల్లి విగ్రహాన్ని సెక్రటేరియట్ వద్ద ఏర్పాటు చేయనున్నారు.

డిసెంబర్ 9వ తేదీన సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు.

తెలంగాణ తల్లి విగ్రహ రూపంపై ఉత్కంఠ వీడింది. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహ నమూనాను శుక్రవారం విడుదల చేసింది.

## గత ప్రభుత్వ చర్యల వల్లే ఈ స్థితి.. మంత్రి ఆగ్రహం

- అమరావతిలో భారీ బడ్జెట్‌తో రహదారుల నిర్మాణం జరుగుతోందన్నారు.
- సంక్రాంతి లోపల రాష్ట్ర వ్యాప్తంగా గుంతలను పూడ్చి వేస్తామని స్పష్టం చేశారు.
- దీంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. అలాగే టూరిజంకు భారీ నష్టం వాటిల్లిందని అన్నారు.
- గత ప్రభుత్వంలో 42 వేల కోట్లతో రహదారుల నిర్మాణం చేశామని సాక్షి దినపత్రిక రాసిందని..



కర్నూలు, డిసెంబర్ 6: స్థానిక నంద్యాల చెక్ పోస్ట్‌లోని రోడ్ల ప్యాచ్ వర్క్‌లను, ఎన్‌హెచ్ పనులను రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక వసతులు శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నంద్యాల చెక్ పోస్ట్ నుంచి గార్గేయపురం వరకూ రోడ్డు పనులు పరిశీలించినట్లు తెలిపారు. కేజీ రహదారి విస్తరణ.. నగరంలోని రోడ్ల వెడల్పుకు డీపీఆర్ తయారు చేయమని అధికారులను ఆదేశించానన్నారు. రోడ్లపై ట్రాన్స్ ఫార్మర్స్ ఉండటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని.. వాటిని తొలగించాలని ఆదేశాలు ఇచ్చామన్నారు.

### నాడు తిట్లు.. నేడు ప్రశంసలు.. పవన్‌పై వైసీపీ ఎంపీ లవ్

ఆదోనిలో గుంతల పూడ్చివేత 40 శాతం మాత్రమే జరిగిందని.. పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.

## తప్పుడు కథనాలపై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ధ్వజమెత్తారు.



- వారం తిరగక ముందే స్మార్ట్ మీటర్లపై మరో తప్పుడు కథనాన్ని రాసిందని మండిపడ్డారు.
- కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుంటే నీలి మీడియా చూసి ఓర్వలేకపోతుందని ఆక్షేపించారు.
- రాష్ట్రంలో రోడ్లు ఎక్కడ నిర్మించారో చూపించాలని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సవాల్

అమరావతి: సాక్షి మీడియా ఫేక్ న్యూస్ ?ను ప్రచురిస్తుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కాకినాడ పోర్టు నుంచి బియ్యం అక్రమ రవాణా




ఆరుగురితో సిట్ ఏర్పాటు చేసిన కూటమి ప్రభుత్వం

15 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం

కాకినాడ పోర్టు నుంచి బియ్యం అక్రమ రవాణా వ్యవహారంలో విచారణ నిమిత్తం ఏపీ ప్రభుత్వం

## తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీం కోర్టులో ఊరట..



ఢిల్లీ: తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. తెలంగాణ గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు చేయడం కుదరదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు, మెయిన్స్ వాయిదా కోరుతూ దాఖలైన పిటిషన్ ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. 2022లో ఇచ్చిన గ్రూప్-1 నోటిఫికేషన్ ను పక్కన పెట్టి 2024లో కొత్త నోటిఫికేషన్ విడుదల చేయడం చట్ట విరుద్ధమంటూ గతంలో తెలంగాణ హైకోర్టులో కొంతమంది అభ్యర్థులు పిటిషన్ దాఖలు చేశారు. 2024 గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్షల్లో కూడా 14 తప్పులున్నాయని, మెయిన్స్ ను వాయిదా వేయాలని కూడా అభ్యర్థులు కోరారు. హైకోర్టులో ప్రిలిమ్స్ రాసిన అభ్యర్థులకు చుక్కెదురవడంతో పిటిషన్ కొట్టివేశారు. హైకోర్టు తీర్పును సుప్రీంలో ప్రిలిమ్స్ రాసిన అభ్యర్థులు సవాలు చేశారు.

## అండర్-19 ఆసియాకప్ లో ఫైనల్లోకి దూసుకెళ్లిన భారత్




యుఏఈలో అండర్-19 ఆసియా కప్

నేడు సెమీఫైనల్ మ్యాచ్ లు

తొలి సెమీస్ లో పాక్ ను ఓడించిన బంగ్లాదేశ్

రెండో సెమీస్ లో శ్రీలంకను చిత్తు చేసిన టీమిండియా

ఈ నెల 8న ఫైనల్లో టీమిండియా, బంగ్లాదేశ్ ఢీ

యువ భారత జట్టు అండర్-19 ఆసియా కప్ ఫైనల్లోకి దూసుకెళ్లింది.

## ఆ బియ్యం సంగతి తేల్చేందుకు రంగంలోకి స్పెషల్ ఆఫీసర్

- బియ్యం విదేశాలకు తరలించడంపై చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం సీరియస్ అయింది.
- కాకినాడ పోర్టు నుంచి విదేశాలకు తరలిస్తున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గుర్తించారు.
- వీరిద్దరు భేటీలో కాకినాడ పోర్టు నుంచి బియ్యం అక్రమ రవాణా అంశం చర్చకు వచ్చినట్లు ప్రచారం
- బియ్యం విదేశాలకు రవాణా, కాకినాడ జిల్లాతోపాటు అందుకు సంబంధిత నేరాలపై విచారణ జరపాలని జారీ



అమరావతి, డిసెంబర్ 06: కాకినాడ పోర్ట్ వేదికగా ప్రజా పంపిణి వ్యవస్థ బియ్యం విదేశాలకు తరలించడంపై చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం సీరియస్ అయింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్)ను ఏర్పాటు చేసింది. సీనియర్ ఐపీఎస్ అధికారి వినీత్ బ్రిజ్‌లాల్ సారథ్యంలో ఐదుగురు సభ్యులతో కూడిన సిట్‌ను ఏర్పాటు చేసింది. ఈ బృందంలో సభ్యులుగా బి ఉమామహేశ్వర్, టి అశోక్ వర్ధన్, ఎం. బాలసుంద్రరావు, ఆర్ గోవిందరావు, ఎం రత్తయ్యలు నియమించింది. ఈ మేరకు జీవో నెంబర్ 2103ను సాధారణ పరిపాలన శాఖ శుక్రవారం జారీ చేసింది. ప్రతి 15 రోజులకు ఒకసారి ఈ కేసుకు సంబంధించిన పురోగతిపై నివేదిక ఇవ్వాలని సిట్‌ను ఆదేశించింది. అలాగే సిట్‌కు పూర్తి స్థాయి అధికారాలు కట్టబెట్టింది. పోర్టు ద్వారా బియ్యం విదేశాలకు రవాణా, కాకినాడ జిల్లాతోపాటు అందుకు సంబంధిత నేరాలపై విచారణ జరపాలని జారీ చేసిన ఉత్తర్వుల్లో ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ దర్యాప్తులో భాగంగా సిట్‌కు.. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమాచారం మిగతా..2లో

## రాష్ట్ర విపత్తు నిర్వహణ దళంను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి



2 వేల మంది సిబ్బందితో ఎస్‌డీఆర్ఎఫ్ ఏర్పాటు

విపత్తులు సంభవించినప్పుడు అత్యవసర సహాయం కోసం ప్రత్యేక దళం

సిబ్బందికి శిక్షణ ఇప్పించిన ప్రభుత్వం

## భూకబ్జా.. పెద్దిరెడ్డిపై మంత్రి లోకేష్‌కు ఫిర్యాదు



- మాజీ మంత్రి తమ భూములను కబ్జా చేశారని వారు తెలిపారు.
- తగిన చర్యలు తీసుకుంటామని బాధితులకు మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.
- మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై మంత్రి నారా లోకేష్‌కు పలువురు ఫిర్యాదు చేశారు.

## భూకబ్జా.. పెద్దిరెడ్డిపై మంత్రి లోకేష్‌కు ఫిర్యాదు

మొదటి పేజి తరువాయి

అమరావతి, డిసెంబర్ 6: భూకబ్జాకు సంబంధించి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై మంత్రి నారా లోకేష్‌కు పలువురు ఫిర్యాదు చేశారు. మాజీ మంత్రి తమ భూములను కబ్జా చేశారని వారు తెలిపారు. అన్నమయ్య జిల్లా మదనపల్లెకు చెందిన దంపతులు శుక్రవారం మంత్రి లోకేష్‌ను కలిసి తమ గోడును వెల్లబోశారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి తమ భూములను ఎలా కబ్జా చేశారో మంత్రికి తెలియజేశారు. తమకు న్యాయం చేయాలని సదరు బాధితులు.. మంత్రి ఎదుట కన్నీరు పెట్టుకున్నారు. వైసీపీ పాలనలో మంత్రిగా పనిచేసిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధికారం అండతో అన్నమయ్య జిల్లా మదనపల్లెలో 15 కుటుంబాలకు చెందిన రూ.200 కోట్ల విలువైన భూములను నకిలీ పత్రాలు సృష్టించి కబ్జా చేశారని పట్టణానికి చెందిన బాసాని సునీత, రెడ్డి గోపాలనాయుడు దంపతులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. మదనపల్లె లేడీ డాన్ కట్టా సులోచనను బినామీగా పెట్టి ఫోర్జరీ డాక్యుమెంట్లతో పట్టణంలో రూ.10 కోట్ల విలువైన తమ 50 సెంట్ల భూమిని ఆక్రమించి వేధిస్తున్నారని మంత్రి ఎదుట దంపతులు కన్నీరు పెట్టుకున్నారు. రెండు రోజుల క్రితం మాజీ మంత్రి పెద్దిరెడ్డి, సులోచన అనుచరులు తమ స్థలంలోకి దౌర్జన్యంగా ప్రవేశించి తాము నిర్మించుకున్న ప్రహరీ గోడ, సీసీ కెమెరాలు ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

### వాళ్లను అరెస్ట్ చేస్తాం..మల్లు రవి షాకింగ్ కామెంట్స్

ప్రశ్నించిన తమపై అక్రమ కేసులు పెట్టి వేధించడంతో పాటు అనుచరులతో భౌతికదాడులకు దిగుతున్నారని వాపోయారు. పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి ఫలితం లేదని తెలిపారు. విచారించి తమ భూములను కాపాడటంతో పాటు ప్రాణరక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని బాధితులకు మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

## రాష్ట్ర విపత్తు నిర్వహణ దళంను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు రాష్ట్ర విపత్తు నిర్వహణ దళంను (ఎస్‌డీఆర్ఎఫ్) ప్రారంభించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా హెూంశాఖ వేడుకలను నిర్వహించింది. ఈ క్రమంలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో దాదాపు రెండు వేల మంది సిబ్బందితో ఎస్‌డీఆర్ఎఫ్‌ను ఏర్పాటు చేశారు. రాష్ట్ర విపత్తు దళానికి చెందిన బోట్స్‌ను కూడా సీఎం ప్రారంభించారు. భారీ అగ్నిప్రమాదాలు, భూకంపం, వరదలు వంటి విపత్తులు సంభవించినప్పుడు ఈ దళం అత్యవసర సహాయక చర్యలు చేపట్టనుంది. అగ్నిమాపక కేంద్రాలు ఇక నుంచి ఎస్‌డీఆర్ఎఫ్ స్టేషన్లుగా రూపాంతరం చెందనున్నాయి. జులై, ఆగస్ట్ నెలల్లో భారీ వర్షాలు కురవడంతో హైదరాబాద్, ఖమ్మం సహా పలు ప్రాంతాలు నీట మునిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... ఎన్‌డీఆర్ఎఫ్ తరహాలో సుశిక్షితులైన దళం అవసరమని భావించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఎస్‌డీఆర్ఎఫ్ ను ఏర్పాటు చేయడంతో పాటు దీనిని ఆధునికీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.35.03 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో ఆధునాతన పరికరాలు, కొత్త అగ్నిమాపక వాహనాలను కొనుగోలు చేసి సిబ్బందికి ఎస్‌డీఆర్ఎఫ్ ప్రాథమిక కోర్సులో శిక్షణ ఇప్పించారు.

## ఆ బియ్యం సంగతి తేల్చేందుకు రంగంలోకి స్పెషల్ ఆఫీసర్

మొదటి పేజి తరువాయి

అందించేందుకు సహకరించాలని సూచించింది. అలాగే తనిఖీ, సీజ్ చేసే అధికారంతోపాటు సాక్ష్యులను విచారించి తద్వారా పత్రాలను పొందే హక్కు సైతం సిట్‌కు ప్రభుత్వం కల్పించింది. అదే విధంగా చట్టపరంగా నిందితులను అరెస్ట్ చేసి.. విచారించే హక్కును సైతం సిట్‌కు కల్పిస్తున్నట్లు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇటీవల కాకినాడ పోర్టు నుంచి విదేశాలకు తరలిస్తున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గుర్తించారు. ఆ క్రమంలో ఆ బియ్యం నిల్వ ఉన్న నౌకను సీజ్ చేయాలని అధికారులను ఆయన ఆదేశించిన విషయం విధితమే. అయితే ఇటీవల అమరావతిలో సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. వీరిద్దరు భేటీలో కాకినాడ పోర్టు నుంచి బియ్యం అక్రమ రవాణా అంశం చర్చకు వచ్చినట్లు ప్రచారం జరిగింది. అలాగే ఇ దే అంశంపై ఇటీవల కేబినెట్ భేటీలో చర్చించినట్లు సమాచారం. ఆ క్రమంలో తాజాగా కాకినాడ నుంచి బియ్యం అక్రమ రవాణాపై సిట్ ఏర్పాటు చేస్తే ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మరోవైపు కాకినాడ పోర్ట్‌లో దాదాపు 40 శాతానికి పైగా వాటాను చైర్మన్ కేవీ రావుపై గత ప్రభుత్వంలోని వైసీపీ పెద్దలు ఒత్తిడి తీసుకు వచ్చారనే ఆరోపణలు వచ్చాయి. ఇదే అంశంపై సీఎం చంద్రబాబు సైతం స్పందించారు. ఆ క్రమంలో వైసీపీ అగ్రనేతలపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు.

## కాకినాడ పోర్టు నుంచి బియ్యం అక్రమ రవాణా

మొదటి పేజి తరువాయి

ఆరుగురితో సిట్ ను ఏర్పాటు చేసింది. సీఐడీ ఐజీ వినీత్ బ్రిజ్ లాల్ ఈ సిట్ కు నాయకత్వం వహిస్తారు. సిట్ సభ్యులుగా సీఐడీ ఎస్పీ ఉమామహేశ్వర్, డీఎస్పీలు గోవిందరావు, అశోక్ వర్ధన్, రత్తయ్య, బాలసుందర్ రావు నియమితులయ్యారు. బియ్యం అక్రమ రవాణాపై 13 ఎఫ్ఐఆర్ లు నమోదయ్యాయి. విచారణ జరిపి 15 రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని సిట్ ను ప్రభుత్వం ఆదేశించింది. ఈ క్రమంలో సిట్ కు ప్రభుత్వం పలు అధికారాలను కల్పించింది. తనిఖీలు, జప్తులు, అరెస్ట్ చేసేందుకు అధికారాలు కల్పించింది. ఈ మేరకు కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## అండర్-19 ఆసియాకప్ లో ఫైనల్లోకి దూసుకెళ్లిన భారత్

మొదటి పేజి తరువాయి




షార్జాలో శ్రీలంకతో జరిగిన సెమీఫైనల్లో భారత్ అండర్-19 టీమ్ 7 వికెట్లతో ఘనవిజయం సాధించింది. ఈ మ్యాచ్ లో శ్రీలంక జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే, భారత బౌలర్ల విజృంభణతో లంక 46.2 ఓవర్లలో 173 పరుగులకే చాప చుట్టేసింది. అనంతరం, 174 పరుగుల టార్గెట్ ను టీమిండియా అండర్-19 కుర్రాళ్లు కేవలం 21.4 ఓవర్లలోనే 3 వికెట్లకు ఛేదించారు. 13 ఏళ్ల సంచలన టీనేజి ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ శ్రీలంక బౌలర్లను ఊచకోత కోశాడు. సూర్యవంశీ 36 బంతుల్లోనే 67 పరుగులు చేయడం ఈ ఇన్నింగ్స్ లో హైలైట్. ఈ బీహార్ కుర్రాడి స్కోరులో 6 ఫోర్లు, 5 సిక్సులు ఉన్నాయి. అంతేకాదు, ఓ ఓవర్లో 31 పరుగులు బాదాడంటే... అతడి దూకుడు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. మరో ఓపెనర్ ఆయుష్ మాత్రే 7 ఫోర్లతో 34 పరుగులు చేయగా.... ఆండ్రీ సిద్ధార్థ్ 22, కెప్టెన్ మహ్మద్ అమాన్ 25 (నాటౌట్) పరుగులు చేశారు. శ్రీలంక బౌలర్లలో కెప్టెన్ విహాస్ తెమ్మిక 1, విరాన్ చముదిత 1, ప్రవీణ్ మనీశ 1 వికెట్ తీశారు.

### ఫైనల్లో భారత్ ఐ బంగ్లాదేశ్

కాగా, మరో సెమీఫైనల్లో బంగ్లాదేశ్ జట్టు పాకిస్థాన్ పై విజయం సాధించింది. దుబాయ్ వేదికగాజరిగిన మ్యాచ్ లో బంగ్లాదేశ్ అండర్-19 టీమ్ 7 వికెట్ల తేడాతో పాక్ ను చిత్తుగా ఓడించింది. ఈ ఆదివారం (డిసెంబరు 8) నాడు దుబాయ్ లో జరిగే ఫైనల్లో భారత్, బంగ్లాదేశ్ తలపడనున్నాయి.

## ఏపీలో రూ.1,046 కోట్లతో.. నిర్మాణ దశలో 18 ఫ్లైఓవర్లు

18 ఫ్లైఓవర్లు నిర్మిస్తున్నట్లు నితిన్ గడ్కరీ చెప్పారు. ఈ 18 ఫ్లైఓవర్లు నిర్మాణ దశలో ఉన్నాయంటూ లోక్‌సభలో వెల్లడించారు.

### ఎన్‌హెచ్ - 16 జాతీయ రహదారి



-16పై గొలగమూడి జంక్షన్, నెల్లూరు టీ జంక్షన్ వద్ద రెండు ఫ్లైఓవర్లు నిర్మిస్తున్నామన్న కేంద్ర మంత్రి.. 2025 సెప్టెంబర్ 11కి ఆ వంతెనల నిర్మాణం పూర్తవుతుందని చెప్పారు. అలాగే రాజుపాలెం జంక్షన్, నాగులప్పలపాడు గ్రోత్ సెంటర్ల వద్ద ఫ్లైఓవర్ల నిర్మాణానికి పర్మిషన్ ఇచ్చినట్లు లోక్‌సభలో వెల్లడించారు. అలాగే జొన్నతాళి క్రాస్ రోడ్డు, రాజుపాలెం క్రాస్ రోడ్డు, రణస్థలం టౌన్ పోర్షన్, చెవ్వూరు క్రాస్ రోడ్ల వద్ద కూడా ఫ్లైఓవర్లు నిర్మించనున్నట్లు చెప్పారు. వీటికోసం టెండర్లు పిలిచినట్లు చెప్పారు. అలాగే శ్రీసిటీ జీరోపాయింట్, చిల్లకూరు సెంటర్ వద్ద ఇదే హైవే మీద ఫ్లైఓవర్లు నిర్మించాల్సి ఉందని.. ఇందుకోసం టెండర్లు పిలవాల్సి ఉందని కేంద్ర మంత్రి లోక్ శభలో వివరించారు.

### ఎన్‌హెచ్ -216ఏ జాతీయ రహదారి

- 216 జాతీయ రహదారి విషయానికి వస్తే ఉండ్రాజవరం జంక్షన్, జొన్నాడ, మోరంపూడి, కైకరం, తేతలి వద్ద కేంద్ర ప్రభుత్వం ఐదు ఫ్లైఓవర్లు నిర్మిస్తోంది. ఈ ఫ్లైఓవర్ నిర్మాణాలు 2025 ఏప్రిల్ 2 నాటికి పూర్తవుతాయని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ చెప్పారు. నిర్దేశిత లక్ష్యంలోపు పనులు పూర్తి చేసేలా అధికారులను ఆదేశించినట్లు వివరించారు. మరోవైపు గుంటూరు మిర్చియార్డు వద్ద ఫ్లైఓవర్ నిర్మాణాన్ని 2025 జనవరి ఆరో తేదీనాటికి పూర్తిచేసేలా పనులు చేపడుతున్నట్లు చెప్పారు.

# తెలంగాణ తల్లి విగ్రహ నమూనా విడుదల..

మొదటి పేజి తరువాయి

డిసెంబర్ 9వ తేదీన సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. ఈ నేపథ్యంలో విగ్రహ నమూనాను నేడు విడుదల చేశారు. సాధారణ మహిళను పోలినట్లుగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించారు. ఇరవై అడుగుల ఎత్తులో తెలంగాణ తల్లి విగ్రహాన్ని సెక్రటేరియట్ వద్ద ఏర్పాటు చేయనున్నారు. కాళ్లకు పట్టీలు, మెట్టెలు, పసుపు పచ్చ అంచుతో ఆకుపచ్చ చీర, మెడలో కంటి, చేతిలో మొక్కజొన్న, వరి, జొన్న, సజ్జ కంకులు ఉన్నాయి.

### తెలంగాణ తల్లి నూతన రూపం..

'తెలంగాణ తల్లి తెలంగాణ ప్రజల అస్థిత్వం. తెలంగాణ తల్లి, తెలంగాణ ప్రజల మాతృమూర్తి. తెలంగాణ చరిత్ర, అరుదైన పోరాటాల చరిత్ర. దశాబ్దాల పోరు తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాలలో వేలాది అమరుల త్యాగాలతో, సోనియా గాంధీ ఆశీర్వచనాలతో సాధించింది తెలంగాణ రాష్ట్రం. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవాన విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, కార్మికులు సకల బహుజనులు సాదించిన విజయం.. నూతన తెలంగాణ తల్లి రూపకల్పన తెలంగాణ సాంప్రదాయాన్ని, బహుజనుల ఉద్యమ బాగస్వామ్యాన్ని, పోరాట స్ఫూరిని వ్యక్తపరుస్తుంది. పూర్వ తెలంగాణ తల్లి రాచరికపు హావభావాలు, వాస్తవ ప్రజానీకం సంస్కృతికి భిన్నంగా, ధనిక స్త్రీగా చిత్రీకరించడం జరిగింది. ఈ కారణంగా చాలామంది ప్రజల మన్ననలు పొందలేక పోయిందనడంలో అతిశయోక్తి లేదు. ఒక దేవతామూర్తికి, మాతృమూర్తికి ఎంత వ్యత్యాసం ఉంది. సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక తెలంగాణ తల్లి. బోనాలు, బతుకమ్మ, సమక్క సారాలమ్మ, సదర్ పండుగలతో, విశిష్ట శిల్ప సంపదలతో, చేతివృత్తులు, చేనేత ప్రతిభలత విరజిమ్ము తన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. నూతన తెలంగాణ తల్లి సాంప్రదాయపు స్త్రీమూర్తిగా, సబ్బండ వర్గాల ప్రజల ఆకాంక్షల స్ఫూర్తిగా, భరతమాత ముద్దు బిడ్డగా తెలంగాణ భావితరాల విశ్వాస స్ఫూర్తిగా, అందరిని ఆకుట్టుకుంటుంది అనడంలో అతిశయోక్తి లేదు. మొదటి తెలంగాణ తల్లి విగ్రహ పూపకల్పన చేసింది కూడా ప్రొఫెసర్ గంగాధర్. నాటి ముఖ్యమంత్రి ఆకాంక్ష మేరకే నాటి తెలంగాణ తల్లి రూపకల్పన జరిగిందని ఆయన అన్నారు. ప్రొ. గంగాధర్ రూపొందించిన నూతన తెలంగాణ తల్లి విగ్రహాన్ని, కాంస్య విగ్రహంగా చేసింది ఎం.వి.రమణారెడ్డి. రమణారెడ్డి ప్రముఖ శిల్పి. 1966లో జన్మించిన ఎంవీ రమణారెడ్డి ఎన్నో దేశాలను తిరిగి తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ తన కళద్వారా అందరి మన్ననలు పొందారు. తెలంగాణ అమరజ్యోతి, సెక్రటేరియట్ ఎదురుగా ఉన్న శ్రీ రాజీవ్ గాంధి గారి విగ్రహం రమణారెడ్డి రూపొందించిన శిల్పాలు.

# తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీం కోర్టులో ఊరట..

మొదటి పేజి తరువాయి



జస్టిస్ పి ఎస్ నరసింహ నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ జరిగింది. కోర్టును ఆశ్రయించిన అభ్యర్థులు ఎవరూ ప్రిలిమ్స్ పరీక్షలు పాస్ కానందున మెయిన్స్ వాయిదా వేయాల్సిన అవసరం లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణలో కోర్టుల జోక్యం అనవసరమని, దీనివల్ల రిక్రూట్ మెంట్ ప్రక్రియ తీవ్ర జాప్యమవుతుందని కూడా ధర్మాసనం అభిప్రాయపడింది. అభ్యర్థుల అభ్యంతరాలను పక్కన పెట్టి మెయిన్స్ పరీక్షల నిర్వహణకు సుప్రీం ధర్మాసనం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కాగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2022లో 503 గ్రూప్-1 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ పోస్టుల కోసం రెండుసార్లు పరీక్షలు నిర్వహించగా.. ఒకసారి పేపర్ లీక్ అవడం కారణంగా, మరొకసారి నిర్వహణ లోపం కారణంగా రద్దు అయ్యాయి. రెండోసారి నిర్వహించిన పరీక్ష ఫలితాలను వెల్లడించేలా అనుమతివ్వాలని సుప్రీంకోర్టును గత ప్రభుత్వం కోరింది. అయితే, ప్రస్తుతం వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను విత్ డ్రా చేసుకోగా.. సుప్రీం కోర్టు అనుమతిచ్చింది. దాంతో టీఎస్పీఎస్సీ 503 పోస్టులకు మరో 60 పోస్టులను కలిపి కొత్తగా 563 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చింది. గ్రూప్ -1 నోటిఫికేషన్ విషయంలో మరో కీలక నిర్ణయం తీసుకుంది టీఎస్పీఎస్సీ. వరుసగా రెండుసార్లు పరీక్ష రద్దు కావడం, రెండేళ్లు ముగియడంతో.. వయో పరిమితిని 44 ఏళ్ల నుంచి 46 ఏళ్లకు పెంచింది. దీంతో 46 ఏళ్ల వరకు అభ్యర్థులు ఈ గ్రూప్ 1 పోస్టులకు దరఖాస్తులు చేసుకునే అవకాశం కల్పించింది. రాష్ట్రంలో గ్రూప్-1 ఉద్యోగాలను భర్తీ చేసే క్రమంలో ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరిలో జారీ చేసిన జీవో 29 పెద్ద వివాదాన్నే రేపింది. ఈ జీవో వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని, దీనిని రద్దు చేయాలని అభ్యర్థులు చేసిన విషయం తెలిసిందే. ఇందులో 354 పోస్టులు ఎస్సీ, ఎస్టీ, బీసీ సహా ఇతర రిజర్వ్‌డ్ కేటగిరీ అభ్యర్థులకు కేటాయించారు. ఇవి పోగా మిగిలిన 209 పోస్టులకుగాను 1:50 నిష్పత్తిలో ప్రిలిమినరీ పరీక్షలో టాప్ 10,450 ర్యాంకులు సాధించిన వారందరినీ మెయిన్స్‌కు ఎంపిక చేస్తారు. వీరిలో టాప్ మార్కులు సాధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు కూడా ఉంటారు. ఇక 354 పోస్టులకు 1:50 నిష్పత్తి చొప్పున 17,700 మంది రిజర్వ్‌డ్ కేటగిరీల అభ్యర్థులను మెయిన్స్‌కు ఎంపిక చేయాల్సి ఉంటుంది. కానీ జీవో నెంబర్ 29 కింద మొత్తం 563 పోస్టులకూ రిజర్వేషన్ కేటగిరీతో నిమిత్తం లేకుండా 1:50 నిష్పత్తి ప్రకారం మొత్తం టాప్ 28,150 ర్యాంకులు సాధించిన వారందరినీ గుంపగుత్తగా మెయిన్స్‌కు ఎంపిక చేశారని అభ్యర్థులు చెబుతున్నారు. అయితే ఈ విధానంలో ఒకవేళ ఏదైనా రిజర్వ్‌డ్ కేటగిరీకి అభ్యర్థులు తక్కువ పడితే 28,150 తర్వాతి వారిని తీసుకుంటున్నారని, ఓపెన్ కేటగిరీ కింద అర్హత సాధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులను రిజర్వేషన్ కేటగిరిలో కలుపుతున్నారని ఆరోపిస్తున్నారు. ఇది రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు పూర్తి విరుద్ధమని పేర్కొంటున్నారు. అందువల్ల జీవో 29ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. జీవో 55కు అనుగుణంగా మొత్తం 563 పోస్టులకు ఎంపిక చేపడితే 28,150 మందికి మాత్రమే మెయిన్స్‌కు అవకాశం లభిస్తుందని చెబుతున్నారు. కానీ.. జీవో 29వల్ల అదనంగా మరో 3,233 మందిని మెయిన్స్‌కు ఎంపిక చేశారని, దీంతో మొత్తం అభ్యర్థులు 31,383 మంది అయ్యారని వివరిస్తున్నారు. జీవో 55 ప్రకారమే మెయిన్స్‌కు అభ్యర్థులను ఎంపిక చేయాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. జీవో 29లో రిజర్వేషన్ల ప్రకారం కాకుండా.. నేరుగా మల్టీజోన్ పోస్టుల సంఖ్యకు 50 రెట్ల మంది అభ్యర్థులను ఎంపిక చేస్తారు. అప్పుడు రిజర్వుడు కేటగిరీల్లో అభ్యర్థుల సంఖ్య 1:50 నిష్పత్తి కంటే తక్కువగా ఉంటే, ఆ తర్వాత మెరిట్ వారిని కూడా అదనంగా తీసుకుంటారు. తెలంగాణ స్టేట్ సబార్డినేట్ సర్వీస్ నిబంధనల్లోని రూల్ 22, 22ఏ ఆధారంగా వీరిని ఎంపిక చేస్తారు. ఇందుకోసం జీవో 55లోని అంశం 'బి'లో మార్పులు చేసి జీవో 29ని ప్రభుత్వం జారీ చేసింది. జీవో 55 ప్రకారమైతే.. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు అభ్యర్థుల ఎంపికను మల్టీజోన్ వారీగా ఉన్న పోస్టులకు రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను అనుసరిస్తూ కమ్యూనిటీ, జెండర్, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగులు, స్పోర్ట్స్ తదితర కేటగిరీల్లో 1:50 నిష్పత్తిలో గుర్తిస్తారు. దీని ప్రకారం గతంలో 503 పోస్టులకు 1:50 నిష్పత్తిలో మెయిన్స్‌కు అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉండేది.

# తప్పుడు కథనాలపై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ధ్వజమెత్తారు.

మొదటి పేజి తరువాయి



సాక్షి పేపర్?లో ప్రచురించిన తప్పుడు కథనాలపై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ధ్వజమెత్తారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్ ?పై తప్పుడు కథనాన్ని ప్రచురించిందని అన్నారు. వారం తిరగక ముందే స్మార్ట్ మీటర్లపై మరో తప్పుడు కథనాన్ని రాసిందని మండిపడ్డారు. సాక్షి రాసిన అబద్ధపు కథనాలను ఖండిస్తున్నానని అన్నారు. ఫేక్ న్యూస్ ?ను ప్రచురిస్తే రాసిన వారిని చూసి అక్షరాలు సిగ్గుపడుతాయని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుంటే నీలి మీడియా చూసి ఓర్వలేకపోతుందని ఆక్షేపించారు. ప్రజాక్షేత్రంలో కూటమి ప్రభుత్వాన్ని ఎదుర్కోలేక.. సాక్షిలో తప్పుడు రాతలు రాయిస్తున్నారని మండిపడ్డారు. సాక్షి రాయాలనుకుంటే జగన్ హయాంలో కూల్చేసిన అన్న క్యాంటీన్లు, ప్రజావేదిక, పార్టీ ఆఫీసులపై చేసిన దాడుల గురించి రాయాలని చెప్పారు. ప్రజలకు మంచి చేసే అన్న క్యాంటీన్లు, మెగా డీఎస్సీ, గుంతల రోడ్ల పూడ్చివేత, ఎక్కడా లేని విధంగా ఎక్కువ మందికి పింఛన్ల పంపిణీ గురించి రాయాలని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు.

రోడ్ల అభివృద్ధిపై అధికారులకు కీలక ఆదేశాలు...

కర్నూలు: జగన్ ప్రభుత్వం రూ.42 వేల కోట్లతో రహదారుల నిర్మాణం చేసిందని సాక్షి దినపత్రిక రాసిందని.. రాష్ట్రంలో రోడ్లు ఎక్కడ నిర్మించారో చూపించాలని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సవాల్ విసిరారు. రోడ్ల అభివృద్ధిపై చర్చకు జగన్ రావాలని ఛాలెంజ్ చేశారు. నంద్యాల చెక్ పోస్ట్ నుంచి గార్గేయపురం వరకూ రోడ్డు పనులు పరిశీలించినట్లు తెలిపారు.. కేజీ రహదారి విస్తరణ.. నగరంలోని రోడ్లు వెడల్పుకు డీపీఆర్ తయారు చేయమని అధికారులను ఆదేశించామని అన్నారు. కర్నూలులోమంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ... రోడ్లపై ట్రాన్స్ ఫార్మర్స్ ఉండటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని.. వాటిని తొలగించాలని ఆదేశాలు ఇచ్చామని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. ఆదోనిలో 40 శాతం మాత్రమే రోడ్ల పనులు జరిగాయని... మిగతా పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. సంక్రాంతి లోపు ఏపీ వ్యాప్తంగా గుంతలను పూడ్చి వేస్తామని అన్నారు. గత ప్రభుత్వం రోడ్ల పనులకు రెన్యూవల్ చేయలేదని... దీంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని.. ఫలితంగా పర్యాటక శాఖకు భారీ నష్టం వాటిల్లిందని చెప్పారు. అమరావతిలో భారీ బడ్జెట్ తో రహదారుల నిర్మాణం చేపడుతున్నామని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో రోడ్లపై అధ్యయనం చేశామని.. త్వరలోనే పీపీ మోడల్ లో రోడ్ల నిర్మాణం చేస్తున్నామని చెప్పారు. గతంలో పక్క రాష్ట్రం తెలంగాణ వాళ్లు.. ఏపీపై జోకులు వేసుకున్నారని చెప్పారు. ఓర్వకల్లు అభివృద్ధికి రూ. 3 వేల కోట్లు కేంద్రం నిధులు రావడం గర్వించదగ్గ విషయమని చెప్పారు. ఓర్వకల్లులో డ్రోన్ హబ్ అడిగామని సీఎం చంద్రబాబు ఇచ్చారని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు.

# గత ప్రభుత్వ చర్యల వల్లే ఈ స్థితి.. మంత్రి ఆగ్రహం

మొదటి పేజి తరువాయి



సంక్రాంతి లోపల రాష్ట్ర వ్యాప్తంగా గుంతలను పూడ్చి వేస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం రోడ్ల పనులకు రెన్యూవల్ చేయలేదని.. దీంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. అలాగే టూరిజంకు భారీ నష్టం వాటిల్లిందని అన్నారు. అమరావతిలో భారీ బడ్జెట్‌తో రహదారుల నిర్మాణం జరుగుతోందన్నారు. ఇతర రాష్ట్రాల్లో రోడ్లపై అధ్యయనం చేశామని.. త్వరలోనే పీపీ మాడల్‌లో రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. గతంలో పక్క రాష్ట్రం తెలంగాణ.. ఏపీపై జోకులు వేసుకునే వారన్నారు. గత ప్రభుత్వంలో 42 వేల కోట్లతో రహదారుల నిర్మాణం చేశామని సాక్షి దినపత్రిక రాసిందని.. ఎక్కడ నిర్మించారో చూపించాలని ప్రశ్నించారు. ఓర్వకల్లు అభివృద్ధికి మూడు వేల కోట్లు కేంద్రం నిధులు రావడం గర్వించదగ్గ విషయమన్నారు. ఓర్వకల్లులో డ్రోన్ హబ్ అడిగామని.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చారని.. అందుకు సీఎంకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. మంత్రితో పాటు పాణ్యం శ్యాసనసభ్యులు గౌరు చరిత రెడ్డి, జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య. ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు తదితరులు ఉన్నారు.

నిన్న ఆర్ఎస్ఎస్ చీఫ్.. నేడు ఎలన్ మస్క్

అప్పటికప్పుడే వీఆర్వోపై చర్యలు...

అంతకుముందు నంద్యాలలోని బనగానపల్లె మండలం యాగంటిపల్లె గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సు లో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్‌కు అప్లై చేసుకోవడానికి సంతకం చేయడానికి వీఆర్వో గంగన్నకు రెండు వేల రూపాయలు డబ్బులు ఇచ్చామని మంత్రికి రాధమ్మ అనే మహిళ తెలియజేసింది. అప్పటికప్పుడు విచారణ జరిపిన మంత్రి వెనువెంటనే చర్యలు తీసుకున్నారు. యాగంటిపల్లె వీఆర్వోను సస్పెండ్ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్‌కు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# వాళ్ల వెన్నులో వణుకుపుట్టాలి.. సీఎం రేవంత్ మాస్ వార్నింగ్

మొదటి పేజి తరువాయి



తెలంగాణ రావాలంటే భయపడాలని హెచ్చరించారు. డ్రగ్స్‌పై కాలేజ్‌లు, స్కూళ్లలో అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లల భవిష్యత్ పట్ల పాఠశాల యాజమాన్యాలు బాధ్యతగా ఉండాలని అన్నారు. డ్రగ్స్, గంజాయి కేసులు త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రాజకీయ ఒత్తిడి, పైరవీలకు తావులేకుండా అధికారులు పనిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పైరవీలు లేకుండా పోలీసులకు పదోన్నతులు, బదిలీలు చేస్తున్నామని తెలిపారు. పోలీస్, ఫైర్ శాఖల్లో 15 వేలమందికి నియామక పత్రాలు అందజేసినట్లు వివరించారు. సైబర్, డ్రగ్స్ పేరుతో కొత్త నేరాలు పుట్టుకొస్తున్నాయని హెచ్చరించారు. టీజీన్యాబ్‌కు డీజీ స్థాయి అధికారిని నియమించామని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు.ఇవాళ(శుక్రవారం) హైదరాబాద్ లో ఎస్టీఆర్ ఫ్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 2 వేలమంది సిబ్బందితో తెలంగాణ ఎస్టీఆర్ ఫ్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అధునాతన పరికరాలు, కొత్త ఫైరింజన్లు కొనుగోలు చేశామని అన్నారు. ఎస్టీఆర్ ఫ్ వాహనాలు, బోట్లను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసులు చూడాలని సూచించారు. ట్రాన్స్‌జెండర్లకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ట్రాన్స్‌జెండర్ల సమస్యను మానవీయ కోణంలో చూడాలన్నారు. ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నియమిస్తున్నామని చెప్పారు. ట్రాన్స్‌జెండర్లకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో 14 వేలమంది హెూంగార్డులు ఉన్నారని గుర్తుచేశారు. హెూంగార్డులకు రోజుకు రూ.1000 వేతనం ఇస్తామని మాటిచ్చారు. హెూంగార్డుల వీక్లీ పరేడ్ అలవెన్స్ రూ.200 చేస్తామన్నారు. మరణించిన హెూంగార్డుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం అందజేస్తామని అన్నారు. హెూంగార్డులకు మెరుగైన వైద్య సాయం అందజేస్తామన్నారు. పోలీసుల పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. యంగ్ఇండియా పోలీస్ స్కూలుకు 50 ఎకరాలు ఇస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.



# గృహప్రవేశ వేడుకలలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

గాలివీడు, జనసముద్రం డైలీ న్యూస్ డిసెంబర్ 6:-

గాలివీడు మండల పరిధిలోని గాలివీడు నందు పురుం చిన్నలక్ష్మీదేవి, గంగన్న నూతనంగా నిర్మించిన గృహప్రవేశ కార్యక్రమానికి శుక్రవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... గత ఎన్నో సంవత్సరాలుగా లక్ష్మీ దేవమ్మ, గంగన్న లు తనకు పరిచయ ముందని నేడు నూతన గృహాన్ని నిర్మించి గృహప్రవేశానికి ఆహ్వానించడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజుల లో గంగన్న కుటుంబం మరింత పైస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## గురువుకు రక్షణలేదా?



రాయచోటి -జనసముద్రం న్యూస్ డిసెంబర్,6 యుగయుగాలుగా భారత సమాజం గురుబ్రహ్మ ......అంటూ గురువును త్రిమూ ర్తులకంటే అతీతునిగా దేవుని ప్రతిరూపంగా పూజిస్తూ సేవిస్తూ, ఆరాధిస్తూ వస్తోంది.కనుకనే భారతసమాజం విలువల తోకూడిన సమా జంగా ప్రపంచదేశాలకు ఆదర్శమై కీర్తించి బడింది.నేడు ఆ కీర్తి మసకబారు తోంది. ఆధునిక, వైజ్ఞానిక విద్యావి ధానంలో వచ్చిన నూత నంగా వచ్చిన మార్పుల్లో భాగంగా విలు వల గురించి సభ్యత సంస్కారం నడవడి గురించి పాఠ్యాం శాలకు ప్రాధాన్యత లేకపోవడంతో బాటు ఉపాధ్యాయులను బోధనేతర పనులకు పురమాయించడం వంటి కారణంచేత విద్యావిధానం విద్యా వ్యవస్థ పూర్తిగా గాడితప్పి పోయింది.దీనికితోడు పిల్లల పెంప కంలో తల్లిదండ్రులు విపరీత మైన గారాబం బుజ్జగింపు ఎనలేని చనువు నివ్వడం, కారణమేమంటే మాకొక్కడే చదువురాకపోయినా ఫర్వాలేదు ఏమీ అనొద్దు, అదిలిం చోద్దు, అడగొద్దు, తప్పు చేసినప్పుడు మందలించినా పిల్లవాణ్ణి వెనకేసుకొచ్చి ఉపాధ్యా యుని పైపైకి రావడం. ఖర్మగాలి ఒకదెబ్బవేస్తే మీడియావరకూ సమాచారం.ఆమీడియావాళ్ళు వాళ్ళ ఛానల్ రేటింగులకోసం చెంపదెబ్బను చావుదెబ్బగా చిత్రీకరించి చూపించడానికి భూతద్దాలతో పదేపదే గంభీర స్వరాలతో నానా యాగీ చేయడం.దీనికితోడు పిల్లల చట్టాలు.ఉపాధ్యాయుడు కొడితే చట్టం,తిడితేచట్టం,మందలిస్తేచట్టం.మొత్తానికి విద్యావిధానం, చట్టా లు,తల్లిదండ్రులు కలిసి ఆదర్శ విద్యావ్యవస్థను అధ్వాన్నవిద్యా వ్యవస్థగా తయారుచేశారు. ఫలి తంగా ఎనిమిదవ తరగతి విద్యార్థి మొదలుకుని మత్తు పదార్థాలు, మత్తు పానీయాలను సేవించి తరగతి గదిలో పంతులమ్మ బోర్డు వైపుకు తిరిగితే ఆమె వెనుక భాగా లను వర్ణించే కీచకులున్నారు.ఈ మధ్య కాలంలో తరచూ పంతులమ్మలపై లైంగిక వేదింపులు పంతుళ్ళను కత్తితో పొడిచి చంపడం జరుగుతోంది.ఇటీవల బుధవారం రాయచోటిలోని ఒక ఉర్దూ పాఠశా లలో తొమ్మిదో తరగతి విద్యార్థులు ఉపాధ్యాయుడు మందలించాడని ఎదిరించి నేలపైన పడేసి రొమ్ముపై కూర్చొని చేతి కడియంతో బలంగా పలుమార్లు బాదడంతో కొద్దిసేపటికే ఆయన మరణించాడని ఉపాధ్యా య వర్గాలతోబాటు కుటుంబ సభ్యులు వెల్లడించారు.ఈ సమాజాన్ని ఋజుమార్గంలో నడిపించే బాధ్యత చేపట్టిన గురు వుకు రక్షణ లేకుండా పోయిందని అర్థమౌతోంది. సమాజంలో మార్పు తరగతిగదినుండీ మొదలయ్యే మాట అటుంచి హంతకులు తరగతి గదినుండీ పుడతారే మోననే అనుమానం మేధావు లనుండి వ్యక్తం అవుతోంది.




## విద్యుదుత్పత్తి పై విద్యార్థులకు అవగాహన



జనసముద్రంన్యూస్, డిసెంబర్ 6, మాచర్ల నియోజకవర్గం, పల్నాడు జిల్లా, రెంటచింతల. నీటి ద్వారా విద్యుత్తు ఎలా తయారు చేస్తారనే అంశంపై ఏపీ జెన్కో స్టాఫ్ మెంబెర్స్ మల్లేశ్, శ్రీనివాసాచారీ మోడల్ స్కూల్(ఏపీ మోడల్ స్కూల్) విద్యార్థులకు అవగాహన కల్పించారు. తొలుత ఎంసీఆర్(మెయిన్ కంట్రోల్ రూమ్ ను) పని చేసే విధానం, రెండు టర్బయిన్ల ద్వారా కరెంట్ తయారీ, టేల్ రేస్ ఛానల్ ద్వారా నీటి ప్రవాహం తదితర అంశాల గురించి వివరించారు. డ్యాం పరిసరాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.పాపయ్య , ఐటీ అండ్ ఐటీఈఎస్ వృత్తి విద్యా జిల్లా సమన్వయ కర్త అయ్యప్ప స్వామి, వెంకట్రామయ్య , ఆటోమోటివ్ ఇంజనీరింగ్ టీచర్ వి.స్వప్న , రేణుకాదేవి, శ్రీను, వెంకీసార్ ,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు




## వెల్దుర్తి మండలం లో అంగన్వాడీ ఖాళీలు వెల్లడించిన అధికారులు

జనసముద్రంన్యూస్, డిసెంబర్ 6,

వెల్దుర్తి మండలం. మండలం లో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టులను అధికారులు శుక్రవారం వెల్లడించారు. అవి ఏమనగా.. అంగన్వాడీ కార్యకర్తలు మండాది-3, వెల్దుర్తి-2 జనరల్ కి కేటాయించగా, ఉప్పలపాడు-1, వెల్దుర్తి-1 ఎస్సీలకు, వెల్దుర్తి-3 బీసీ ఏ.సహాయకురాలి పోస్టులను గంగలకుంట-3 , గొట్టిపాళ్ళ-2, వెల్దుర్తి-1 ఎస్సీలకు, మరసపెంట ఎస్టీ కి, మండాది-3 జనరల్ కు కేటాయించారు. అర్హులైన వారు ఈ డిసెంబర్ నెల 18వ తేదీ సాయంత్రం లోపు మాచర్ల కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశయాలే భావితరాలకు స్ఫూర్తి మాచర్ల టౌన్ ఎస్సై సంధ్యారాణి





జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 6. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలే భావితరాలకు స్ఫూర్తి దాయకమని మాచర్ల టౌన్ ఎస్సై సంధ్యారాణి అన్నారు. 6.12.2024 అనగా శుక్రవారం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలోని అంబేద్కర్ పార్కు నందు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం, జగ్జీవన్ రామ్ చర్మకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 68వ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమానికి దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ అధ్యక్షత వహించి మాట్లాడుతూప్రపంచమంతా గర్వించదగ్గ వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని,అంటరానితనం, కుల వివక్ష నిర్మూలనకు కృషి చేసిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని, ఆర్థిక సామాజిక రాజకీయ సమానత్వం కోసం, మహిళా హక్కుల కోసం వారి అభ్యుదయ కోసం జీవితాన్ని ధారపోసిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని, ఆయన ఆశయాలను, సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని సమసమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు. జగ్జీవన్ రామ్ చర్మకారుల సంక్షేమ సంఘం మాజీ మాచర్ల టౌన్ అధ్యక్షులుకందుల రవి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు కొనసాగించినప్పుడే మనుషులు మహనీయులు అవుతారని అన్నారు. బీసీ సంఘం మాచర్ల నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు కొరదల జ్యోతి మాట్లాడుతూ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనటం గర్వంగా ఉందని, ప్రతి ఒక్కరూ కుల నిర్మూలన కోసం పోరాడాలని ,అది విద్య ద్వారానే సాధ్యపడుతుందని అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలన్నారు.ఎం సి పి ఐ యు గురజాల డివిజన్ కార్యదర్శి మాచవరపు నాగేశ్వరావు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేద వర్గాల కోసం, కులాలకు మతాలకు అతీతంగా రాజ్యాంగం రచించి ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా జీవించాలని రాజ్యాంగంలో హక్కులను పొందుపరచటం జరిగిందన్నారు. బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు విజయకుమార్ మాట్లాడుతూ అన్ని సంఘాలు పార్టీలు కలిసి అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని జరుపుకోవడం హర్షనీయమని, బడుగు బలహీన వర్గాలకు,ఈ భారతదేశానికి అంబేద్కర్ అందించిన సేవలు స్ఫూర్తిదాయకమన్నారు.మొదటగా ఈకార్యక్రమంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మాచర్ల టౌన్ ఎస్ఐ సంధ్యారాణి మేడం తో , ప్రజా సంఘాల నాయకులంతా కలిసి పూలమాలలు వేసి జోహార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, కొనసాగిస్తాం అంబేద్కర్ ఆశయాలు, వర్ధిల్లాలి అంబేద్కర్ ఆలోచన విధానం అంటూ నినాదాలు చేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాచర్ల టౌన్ ఎస్సై సంధ్యారాణి,దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్,బీసీ సంఘం మాచర్ల నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కొరదల జ్యోతి, జగ్జీవన్ రామ్ చర్మకారుల సంక్షేమ సంఘం మాచర్ల మాజీ అధ్యక్షులు కందుల రవి, ఎం సిపిఐయు గురజాల డివిజన్ కార్యదర్శి మాచవరపు నాగేశ్వరరావు, బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 68వ వర్ధంతి సందర్భంగా డా.బి.ఆర్ అంబేద్కర్ కి ఘన నివాళులు

### నివాళులు అర్పించిన దళిత బహుజన భీమ్ సేన డప్పు మరియు జానపద కళాకారుల సంఘం



జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 6.ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా దళిత బహుజన భీమ్సేన డప్పు మరియు జానపద కళాకారులు సంఘం ఆధ్వర్యంలో మాచర్లపార్క్ సెంటర్ నందు గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాచర్ల మున్సిపల్ కమిషనర్ వేణు బాబు రావడం జరిగింది. ఆయన మాట్లాడుతూ భారతదేశానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన సేవలు ఎంతో మరువలేనివి. పేద ప్రజలకు ఆయన అందించిన సేవలు మరువలేము అని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చదువు ద్వారానే ఈ సమాజంలో మనిషి ఉన్నత విలువలో చేరుతారని ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని అని అన్నారు. దళిత బహుజన భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి. ఈ భారతదేశానికి ప్రపంచ దేశాల కంటే పెద్ద రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, ఆర్థికవేత్త, రాజకీయనాయకుడు, సంఘసంస్కర్త, రచయిత, భారతరత్న, 1990సంవత్సరంలో ఆయనకు భారతరత్న ఇవ్వడం జరిగింది. భారతదేశ చరిత్రలో చిరస్మరణీయులుగా నిలిచిన గొప్ప నాయకుడు, దళితుల సామాజికరాజకీయ హక్కులు, భారతదేశ రాజ్యాంగ వ్యవస్థ స్థాపన కోసం ఎంతో కృషి చేశాడు, అదేవిధంగా అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు అని, ఆ మహనీయుని ఆశయాలను నెరవేర్చాలని అని అన్నారు. డప్పు మరియు జానపద కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆదిరాల మాట్లాడుతూ భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో ప్రతి పౌరుడు కి సమానమైన హక్కులు సమానమైన చట్టాలు రిజర్వేషన్లు పొందుపరచడం జరిగింది. ఆయన స్పందించుకుంటూ దళితుల కోసం బహుజనుల కోసం ఆయన జీవితాన్ని త్యాగం చేసిన మహా మనిషిని గుర్తు చేసుకోవటం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాడపల్లి సామేలు, డప్పు మరియు చర్మకారుల మాచర్ల టౌన్ ప్రెసిడెంట్ మాచర్ల కాశయ్య, కుక్కమూడి యాకోబు, జాన్, కడియం శారమ్మ , కడియం అన్నారావు, మాచర్ల రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆలోచన విధానాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలి : మాచర్ల రూబెన్ మాదిగ



జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 6. ప్రపంచమేధావి, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో మాచర్ల పార్క్ సెంటర్ నందు గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాచర్ల మాచర్ల రూబెన్ మాదిగ రావడం జరిగింది. ఆయన మాట్లాడుతూ భారతదేశానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన సేవలు ఎంతోమరువలేనివి. పేద ప్రజలకు ఆయన అందించిన సేవలు మరువలేము అని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చదువు ద్వారానే ఈ సమాజంలో మనిషి ఉన్నత విలువలో చేరుతారని, ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని అని అన్నారు. ఆనంతరం తెలుగుదేశం పార్టీ దళిత నాయకులు మాచర్ల వాసు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి. ఈ భారతదేశానికి ప్రపంచ దేశాల కంటే పెద్ద రాజ్యాంగాన్ని అందించిన మహాను భావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పుడు మొట్ట మొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, ఆర్థికవేత్త, రాజకీయనాయకుడు, సంఘసంస్కర్త, రచయిత, భారతరత్న, 1990వ సంవత్సరంలో ఆయనకు భారతరత్న ఇవ్వడం జరిగింది. భారతదేశ చరిత్రలో చిరస్మరణీయులుగా నిలిచిన గొప్ప నాయకుడు, దళితుల సామాజిక రాజకీయ హక్కులు, భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం ఎంతో కృషి చేశాడు. అదేవిధంగా అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు అని ఆ మహనీయునికి ఆశయాల ను నెరవేర్చాలని అని అన్నారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాచర్ల డానియల్ మాదిగ మాట్లాడుతూ భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో ప్రతి పౌరుడు కి సమానమైన హక్కులు, సమానమైన చట్టాలు, రిజర్వేషన్లు పొందుపరచడం జరిగింది. ఆయన్ని స్మరించుకుంటూ దళితుల కోసం బహుజనుల కోసం ఆయన జీవితాన్ని త్యాగం చేసిన మహా మనిషి. ఆయన్ను గుర్తు చేసుకొని, ఆయన బాటలో నడ వాలని అన్నారు. తదనంతరం బుల్లెద్దుల సంసోను మరియు ఎమ్మార్పీఎస్ నాయకులతో కలసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో అలంకరించియున్నారు. ఈ కార్యక్రమానికి బుల్లెద్దులశివ మాదిగ అధ్యక్షత వహించగా మాచర్ల పవన్, మాచర్ల కిరణ్, మాచర్ల బాబురావు, జరుగు మల్ల రాజారావు, బొల్లెద్దుల మరియా, కొమ్ము రాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి .మండల తహసీల్దార్ శ్రీనివాసులు

### రెవెన్యూ సదస్సుల ద్వారానే శాశ్విత భూ సమస్యలు పరిష్కారం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న లక్కిరెడ్డిపల్లి మండల యువ నాయకుడు యనమల మదన మోహన్



లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 6 శుక్రవారం లక్కిరెడ్డిపల్లి మండలం దప్పేపల్లి గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సుల కార్యక్రమానికి మండల యువ నాయకుడు యనుమల మదనమోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా యనమల మదన్ మోహన్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవలని మండలంలో అధికంగా భూ సమస్యలు ఉన్నాయని భూ సమస్యల పరిష్కారానికి ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సులలో ప్రధానంగా భూ అక్రమణలు, ఫ్రీ హోల్డ్ , మ్యుటేషన్, 22, డీకేటి,రీ సర్వే, ఇతర రెవెన్యూ సంబంధిత అంశాలపై వినతులు స్వీకరించి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉచ్చుకొని గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను పూర్తిగా రద్దు చేసి రైతులకు మేలు చేయడం జరిగిందన్నారు.అధికారులు రెవెన్యూ సదస్సులలో భాగస్వాములై ప్రత్యేక శ్రద్ధతో ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు.తీసుకున్న ప్రతి ఫిర్యాదుకు సంబంధిత అర్జీదారునికి రసీదు ఇచ్చి సమస్యలు పరిష్కరించాలన్నారు.రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందనే నమ్మకాన్ని ప్రజలకు కల్పించి సమస్యలు పరిష్కరించాలన్నారు.ఇకనుంచి భూ బాధితులను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా రెవెన్యూ సదస్సులలో వచ్చే అర్జీలను వీలైనంతవరకు అక్కడికక్కడే పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. రెవిన్యూ సదస్సుల గురించి చాలామందికి తెలియదని ఈ సదస్సులపై ప్రజలకు అవగాహన కల్పించి భూ సమస్యలు ఈ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవచ్చునని వారికి అవగాహన కల్పించాలని యనమల మదనమోహన్ రెవెన్యూ సదస్సులో తెలిపారు.మండల తహసిల్దార్ శ్రీనివాసులు గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే రెవిన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాబోయే రోజుల్లో మండలంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో DRDA P. D సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామస్థాయిలో ఉన్న భూ వివాదాల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి.. రెవెన్యూ సదస్సుల నిర్వహణకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. డిసెంబర్ 6 నుండి 2025 జనవరి 8 వరకు 31 రోజులు రెవిన్యూ సదస్సుల నిర్వహణ ఉంటుందని ఈ కార్యక్రమంలో భూ సమస్యలన్నీ పరిష్కరించుకోవచ్చు అన్నారు. ఇకనుంచి భూ సమస్యలపై భాదితులు ప్రభుత్వం చుట్టూ తిరగడం కాదు ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లి సమస్య ను పరిష్కరించాలన్నదే మీ భూమి మీ హక్కు రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ సిబ్బందితోపాటు గ్రామ నాయకులు ఉమామహేశ్వర్ రెడ్డి, కిట్టు, గోవిందు వెంకటేష్,కాలవ ఆనంద్, రెడ్డయ్యయాదవ్, రామాంజి యాదవ్, పెద్ద ఓబులేసు, రెడ్డయ్య,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# కరువు నివారణ నమూనా కార్యక్రమం



లక్కడిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 6 ఈరోజు లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం పంచాయతీ గుడ్లవారిపల్లెలో వీరారెడ్డి పొలంలో డాక్టర్ పి యం మోడల్ వేయడం జరిగింది. ఈమోడల్ విధానం గురించి మండల ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ మాట్లాడుతూ.. బీడుపొలంలో నేలను దున్నకుండా మూడు అడుగుల వెడల్పుతో ఒక అడుగు విస్తీర్ణంలో తూర్పు వైపు మటిక పడమర వైపు సజ్జ ఉత్తరం వైపు అలసంద దక్షిణం వైపు అనప మధ్యలో ఒకసారి ఆముదం ఒకసారి కంది పెట్టుకోవాలి అలాగే బీజామృతంతో విత్తన శుద్ధి చేసి విత్తన బంతులు తయారు చేసుకుని నేలలో తేమ లేని సందర్భంలో కూడా వేసుకోవచ్చును. ఈ విధానంలో ఎకరాకు కంది 0.250 కిలో, ఆముదం 1/2 కిలో, సజ్జ 0.100 కిలో, అలసంద 0.300 కిలో, అనప్పా కిలో, గోరుచిక్కుడు, 0.200 విత్తనం సరిపోతుంది. ఇలా వేసుకుంటే నేలను దున్నుకునే ఖర్చు ఉండదు అలాగే నేలంతా కలుపు తీసుకునే సమస్య ఉండదు తరువాత మనం మొక్క దగ్గర ఘనజీవామృతం వేసుకునిచో నీటి తడుల్లు లేకుండానూ పంట పండి రైతుకు కొంత దిగుబడిని ఇస్తుంది. ఈ విధానంలో పంటల వైవిధ్యత ఉండడం వలన నేలలో జీవవైవిద్యత పెరిగి అధిక దిగుబడులు రావడమే కాకుండా నేల సారవంతం అవుతుంది. రైతులు ఇప్పటివరకు ఏ పంటా పెట్టకుండా ఖాళీగా ఉన్న భూములలో ఈ విధానాన్ని పాటించి పొలం పెట్టినట్లయితే భూమి సారవంతమై అధిక దిగుబడులు వస్తాయి తర్వాత సూర్యరశ్మి నుండి నేలలో ఉన్న సూక్ష్మజీవులను కాపాడవచ్చు అడుగున ఉన్న సూక్ష్మజీవులు పైపురకు చేరి మొక్కకు కావలసినంత ఆహారాన్ని అందిస్తాయి. ఈ కార్యక్రమానికి హాజరు అయినవారుమండల ప్రకృతివ్యవసాయా మాస్టర్ ట్రైనర్ వెంకటరమణ మోడల్ మేకర్ సరస్వ తిడిజిటల్ ఇంచార్జెస్నాగార్జున,,సహీర్మండల ఇంచార్జెస్గంగిరెడ్డి, చంద్ర మోహన్రెడ్డి,లక్ష్మీదేవి,నాగమణి మండల ఐసి ర్పి లు హాజరుకావడము జరిగింది.

# ఎస్సీ ఎస్టీలపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు

**జిల్లాల్లో దళితులకు ఎక్కడా అన్యాయం జరగరాదు**

**అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలి**

**ఎస్సీ, ఎస్టీ కాలనీలలో స్మశాన వాటికల నిర్మాణానికి చర్యలు**

**రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



రాయచోటి, జనసముద్రం డైలీ న్యూస్ డిసెంబర్ 6:-జిల్లాలో ఎస్సీ ఎస్టీలపై అన్యాయంగా దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా నిఘా మరియు పర్యవేక్షణ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ...ఎస్సీ ఎస్టీలపై జరుగుతున్న దాడులు, అఘాయిత్యాల సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే అణగారిన వర్గాలలో జరుగుతున్న అన్యాయాలపై రాజ్యాంగ విలువలు, హక్కులను కాపాడేందుకు కమిటీ సభ్యులు కృషి చేయాలని కోరారు. సమాజంలో ఏమి జరుగుతోంది ఎటువంటి అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలి అనే కేసుల పరిస్థితి తదితరాలపై కూడా కమిటీ సభ్యులు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. గత ప్రభుత్వంలో జరిగినట్లు ఈ ప్రభుత్వంలో ఎవరిపైనా ఎటువంటి దాడులు జరగవన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో భూ సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించి బాధితులకు న్యాయం చేయడం జరుగుతుందన్నారు. రాయచోటి నియోజకవర్గంలోని వివిధ పాఠశాలను 3.60 కోట్ల నిధులతో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. వసతి గృహాలలో చదివే విద్యార్థులకు ఉచితంగా నాక్ పిన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు.జిల్లాలోని ఎస్సీ ఎస్టీ కాలనీలలో సిఎస్ఆర్ గ్రాంట్ ద్వారా వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి గ్రామాలకు స్వచ్ఛమైన శుద్ధి జలాలు ప్రజలకు అందించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించి దళితులకు ఎక్కడా అన్యాయం చోటు చేసుకోకుండా చూడాలన్నారు. జిల్లాలో సామాజిక రుగ్మతలను సమూలంగా తొలగించడమే లక్ష్యంగా అధికారులు పారదర్శకంగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబందించిన కేసులలో బాధితులకు న్యాయంతో పాటు త్వరితగతిన పరిహారం అందించేందుకు చర్యలు తీసు కుంటామని మంత్రివర్యులు తెలిపారు. వారికి సంబంధించిన భూ సమస్యలు ఏమైనా ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిస్కరించాలని కమిటీ సభ్యులను ఆదేశించారు. దళితుల అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని రకాల అవకాశాలను కల్పిస్తోందని ఎక్కడ వారు అన్యాయానికి గురి కాకుండా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలన్నారు.అన్నమయ్య జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ కాలనీలలో స్మశాన వాటికల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఈ సమస్య తిరిగి పునరావృతం కాకూడదని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నమాచార్య యూనివర్సిటీని ప్రభుత్వం స్వాధీనడిం చేసుకోవాలి

**పి డి యు ఎస్ యు - స్ ఫ్ ఐ**




రాజంపేట - జనసముద్రం న్యూస్ రాజంపేటలోని ఆకేపాడు క్రాస్ రోడ్ వద్ద ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ ఆదర్శ రాజేంద్రన్ గారికి ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా విద్యార్థి సంఘాలు నేతలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షుడు నేతి నాగేశ్వర ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి సర్వేపల్లి నరసింహులు మాట్లాడుతూ. ప్రైవేట్ యూనివర్సిటీ సెక్షన్ 44 క్రింది ప్రభుత్వనికి ఉన్న ప్రత్యేక అధికారలను ఉపయోగించి ఆర్థిక అవకాతకాలు పడుతున్న ప్రస్తుత యాజమాన్యం అన్నమాచార్య ఎడ్యుకేషన్ ట్రస్ట్ పరిపాలనలో అనేక అక్రమాలకు పాల్పడుతుందని అధిక ఫీజులు ప్రభుత్వం నిర్ధారించిన దానికన్నా ఎక్కువగా తీసుకుంటున్నారు అదేవిధంగా ప్లేస్మెంట్ ట్రైనింగ్ పేరుతొ ఉచితంగా అందించాల్సిన ట్రైనింగ్ ను 15000 రూపాయలు వాసులు చేస్తున్నారాని ఎటువంటి రసీదు ఇవ్వకుండా కళాశాల ప్లేస్మెంట్ ట్రైనింగ్ ఆఫీసర్ కే శ్రీనివాసరావు కు ఫోన్ పే ద్వారా పంపాలని విద్యార్థులను ఒత్తిడి చేసి విద్యార్థులకు పరీక్షల సమయం దగ్గర పడుతున్న సందర్భంగా కళాశాల యాజమాన్యం పి టి ఓ శ్రీనివాస్ రావు గారిని సస్పెండ్ చేసి విద్యార్థులను మరల అమౌంట్ కట్టాలని వేధిస్తున్నారు. అలా కట్టని యెడల విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇంటర్నల్ మార్క్స్ ఇవ్వమంటూ పరీక్షలకు హాజరు కానివ్వమని విద్యార్థులను భయభ్రాంతులను గురి చేస్తున్నారు. విద్యార్థుల తో అమానుషం గా ప్రవర్తిస్తున్న అన్నమాచార్య ఎడ్యుకేషన్ ట్రస్ట్ యాజమాన్య బాధితుల నుండి తొలగించి ప్రభుత్వము ఆధ్వర్యంలో నిర్వహించలని విజ్ఞప్తి చేస్తున్నాము. అదే విధంగా ఈ కళాశాలలో గత కాలంలో యాజమాన్యం ఒత్తిళ్లు తట్టుకోలేక అనేకమైన విద్యార్థులు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారు. కళాశాలకు సంబంధించిన హాస్టల్లో ఒక్కో విద్యార్థి నుంచి దాదాపుగా 80 వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. అన్నమాచార్య ఎడ్యుకేషన్ ట్రస్ట్ లో జరుగుతున్న అవకతవకలపై ఏసీబీ మరియు సి ఐ డి అధికారులచే విచారణ జరిపించాని విద్యార్థుల నుంచి వసూలు చేసిన రెండు కోట్ల 80 లక్షల ఫీజులను తిరిగి విద్యార్థులకు కాలేజీ ఫీజులో తగ్గించాలని ఈ కుంభకోణం వెనుక ఉన్న వ్యక్తులను తక్షణమే క్రిమినల్ కేస్ నమోదు చేయాలని అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో గతంలో జరిగిన ఆత్మహత్యల నీటిపై సమగ్ర విచారణ సిట్టింగ్ జడ్జితో జరిపించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ జిల్లా నాయకులు రామ్ చరణ్ వెంకట మహేందర్ ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు మదన్ మోహన్ రెడ్డి, సాయి చరణ్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ యూనిట్

**29 కోట్లతో 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణం**

**రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

రాయచోటి, జనసముద్రం న్యూస్ డిసెంబర్ 6:-రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు 29 కోట్లతో మంజూరైన క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణాన్ని చేపట్టేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణానికి సంబంధించి ఆసుపత్రి వైద్యాధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మంటుపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ..... అన్నమయ్య నూతన జిల్లాలో 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణం చేపట్టడం ఎంతో శుభ పరిణామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నమయ్య నూతన జిల్లాకు 29 కోట్లతో క్రిటికల్ కేర్ యూనిట్ మంజూరు చేయడం జరిగిందని ఈ యూనిట్ నిర్మాణాన్ని త్వరలో చేపట్టడం జరుగుతుందన్నారు. క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణం పూర్తయితే రోడ్డు ప్రమాదాలకు గురైన క్షతగాత్రులకు మరియు ఇతర అత్యవసర వైద్య సేవలు అవసరమైన వారికి ఈ క్రిటికల్ కేర్ యూనిట్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.



## అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నిరుపేదలకు నిత్యవసర సరుకులు విరాళం

కాశీ నగరం అప్పారావు సర్కిల్ డిసెంబర్ 06 జనసముద్రం న్యూస్ ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం చిన్న ఓరంపాడు గ్రామపంచాయతీ ఐలరాజు పల్లె గ్రామానికి చెందిన నిరుపేదల కుటుంబాలకు బియ్యం ప్యాకెట్లు నిత్యవసర సరుకులు అందించి మానవత్వం చాటుకున్న సీనియర్ పాత్రికేయులు పాణ్యం చిన్నయ్య మరియు వారి మిత్రుడు రమణ పేదరికం నిర్మూలనే ధ్యేయంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమరావు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారికి నివాళులర్పించి అనంతరం నిరుపేదలను గుర్తించి వారికి బియ్యం బస్తాలు నిత్యవసర సరుకులు అందించి మానవత్వం చాటుకున్న రైల్వే కోడూరు నియోజకవర్గం సాయంకాలం దినపత్రిక ఇన్చార్జ్ పాణ్యం చిన్నయ్య వారి మిత్రుడు రమణ ఓబులవారిపల్లి మండలం చిన్న ఓరంపాడు గ్రామపంచాయతీ ఐలరాజు పల్లి గ్రామానికి చెందిన పేద కుటుంబాలు పింగళి తుఫానుకు నివాస గృహాలు కూలిపోవడం గుర్తించిన సీనియర్ పాత్రికేయులు పాణ్యం చిన్నయ్య వారి మిత్రుడు రమణా తో కలిసి అయ్యల రాజు పల్లి గ్రామంలోని పేద కుటుంబానికి చెందిన పక్షవాత బాధితుడు ఎలాంటి జీవనాధారం లేని దాసరి సుబ్రహ్మణ్యం ప్రత్యేకంగా గుర్తించి బియ్యం బస్తా నిత్యవసర సరుకులు అందించడం వారితో పాటు మరి కొంత మంది పేదలకు సహాయం చేయడం గొప్ప దాతృ హృదయం కలిగిన సీనియర్ పాత్రికేయులకు ప్రత్యేక అభినందనలు తెలిపిన గ్రామస్తులు.



## ఆదర్శపురుషుడుఅంబేద్కర్

లక్కిరెడ్డి పల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 6

గురువారం లక్కిరెడ్డిపల్లెలో భారతరత్న భారత దేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ గారి 69 వ వర్ధంతి ని బిసి వేదిక ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈసందర్బముగా బిసి నాయకులు విజయభాస్కర్ మాట్లాడుతూ అంబేద్కర్ గారు అట్టడుగు వర్గాల అభివృద్ధికోసం అంటరానితనం రూపుమాపేందుకు కృషి చేసి అహర్నిశలు పోరాడి అండగా నిలిచారన్నారు బలహీనవర్గాలవారికి కూడా నాయకత్వం వహించివారికి దశ దిశ మార్గాలను చూపించారు అన్నారు ఈకార్యక్రమంలో బిసి నాయకులు విజయభాస్కర్, రామచంద్రయ్య, హరినాథ పురుషోత్తం,చంద్రయుడు, రాకేష్, దివ్య మొదలగు వారు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు



## ఘనంగా విశ్రాంత డి ఎస్ పి వెంకటనాథ రెడ్డి కుమారుని వివాహ నిశ్చితార్థ వేడుకలు.

**శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి**

సంబేపల్లీ - జనసముద్రం న్యూస్ డిసెంబర్,6

సంబేపల్లె మండలం మోటకట్ల శివ రామాలయ నిర్మాణ కర్త కీ శే పివి సుబ్బారెడ్డి మనుమడు, విశ్రాంత డి ఎస్ పి వెంకటనాథ రెడ్డి కుమారుని వివాహ నిశ్చితార్థ వేడుకలు ఘనంగా తిరుపతిలో జరిగాయి. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి కడప, చిత్తూరు జిల్లాలలోని నాయకులు , ప్రముఖులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి 07/12/2024 శనివారం పర్యటన వివరాలు




జనసముద్రంన్యూస్, డిసెంబర్ 6, మాచర్ల, వెల్దుర్తి. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మా నందరెడ్డి శనివారం పర్యటన వివరాలు ఇలా ఉన్నాయి. ఉదయం 10గం.ల 30ని.లకు 7వ మైలు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో జరిగే తల్లిదండ్రుల ఉపాధ్యాయుల మెగా సమావేశానికి హాజరవుతారు. తిరిగి ఉదయం 11గం.లకు మాచర్ల పట్టణం పిడబ్ల్యూడి కాలనీలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు జరిగే తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల మెగా సమావేశానికి హాజరవుతారు. అలాగే మధ్యాహ్నం 12:30 ని.లకు రెంటచింతలలోని వై.ఆర్.ఎస్ హైస్కూల్ నందు జరిగే తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల మెగా సమావేశానికి హాజరవుతారని ఎమ్మెల్యే కార్యాలయం తెలిపింది.



## మండల తెలుగుదేశం నాయకులు పోలినేని శివయ్య నాయుడు గొప్ప అన్నదానం

కాశీనగరం అప్పారావు సర్కిల్ జన సముద్రం న్యూస్ డిసెంబర్ 06

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం ముక్కావారి పల్లి సమీపంలోని2: 5 . కి. మీ దూరాన సర్కిల్ కాశీనగరం నందు వెలిసిన జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్న సమర్పణ ఆలయం లో పోలినేని . వెంకటయ్య నాయుడు ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు వారి కోడళ్ళు వారి మనవళ్లు అద్భుత అన్నదానం06/12/2024ఆంధ్ర ప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం బోటు మీద పల్లె పంచాయతీ, కాకర్ల వారి పల్లె వాస్తవ్యులు కీర్తిశేషులు పోలినేని. వెంకటయ్య నాయుడు ప్రథమ వర్ధంతి సందర్భంగా 06/12/24/పోలినేని వెంకటయ్య నాయుడు కుమారులు పోలినేని వెంకటేష్ నాయుడు, వారి రెండవ కుమారుడు ఓబులవారిపల్లి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు పోలినేని .శివయ్య నాయుడు, కోడలు జ్యోతి, కోడలు కల్పన , మనవడు కృష్ణ ప్రశాంత్, భార్గవ్ రామ్, అభయ్ రామ్, మేఘశ్యామ్, కీర్తిశేషులు వెంకటయ్య నాయుడు వారి ధర్మపత్ని శ్రీమతి సుబ్బమ్మ, వారి సోదరి, గడికోట. సుబ్బమ్మ జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు మధ్యాహ్నం 12 గంటల నుండి మూడు గంటల వరకు అద్భుతమైన ప్రత్యేక అన్నదానం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పోలినేని శివయ్య నాయుడు వారి ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులు జీవనజ్యోతి ఆనంద నిలయం సందర్శించి వారి చేతుల మీదుగా అందరికీ వడ్డించి అందరి ఆకలి తీర్చారు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు కీర్తిశేషులు పోలినేని వెంకటయ్య నాయుడుకు ప్రత్యేక నివాళులు తెలిపారు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఇలాగే దాతలు ఎవరైనా అన్నదానం జరిపించదలచిన వారు ఒక వారం రోజులు ముందుగా క్రింది మొబైల్ నెంబర్లను సంప్రదించవలెను 970310575 5, 8501005384,9030068619,7893603901

## హుజూర్నగర్ పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 68వ వర్ధంతి

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 7 నియోజకవర్గ ఆర్సి అలవాల రవికుమార్



హుజూర్నగర్ మెయిన్ రోడ్డు లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహమునకు అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 68వ వర్ధంతి అంబేద్కర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మీసాల శరత్ బాబు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహమునకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు హుజూర్నగర్ టౌన్ ఎస్ఐ ముత్తయ్య గారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహమునకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు గౌరవనీయులైన మీసాల శరత్ బాబు గారు మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాణంలో దళితుల బడుగు బలహీన వర్గాల వారి ఎనలేని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు భౌతికంగా మన మధ్యలో లేకపోయినా రాజ్యాంగ ప్రతిఫలం రూపంలో బతికే ఉన్నాడు అని అంబేద్కర్ ఆశయాలు సాధిస్తామని కొనియాడారు ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి బాబురావు జెడ్పిటిసి గల్ల వెంకటేశ్వర్లు 11వ వార్డు కౌన్సిలర్ కస్తాల శ్రావణ్ కుమార్ గొల్లపూడి దయాకర్ బయ్యారపు రామారావు అంబేద్కర్ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు బెంజిమెన్ గారు దానం పున్నయ్య లక్ష్మీనరసింహ మంద వెంకటేశ్వర్లు మేళ్లచెరువు ముక్కంటి మేళచెరువు సురేష్ మాధురి కస్తాల రవీంద్ర రే డా పొంగు రాము పల్లె క్రాంతి కుమార్ మంద నాగరాజు వీరబాబు భయ్యారపు రవీంద్ర మీసాల తిరుపతిరావు ఈ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు



## చిన్న ఘనపూర్ లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్68వ వర్ధంతి వేడుకలు

### అంబేద్కర్ కు పూలమాలవేసి నివాళులర్పించిన లిబర్టీ యూత్ సభ్యులు

మెదక్ జిల్లా ప్రతినిధి, కొల్చారం, డిసెంబర్ 06( జన సముద్రం న్యూస్ ):-

కొల్చారం మండలంలోని చిన్న ఘనపూర్ గ్రామంలో లిబర్టీ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి ని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహ దాత సురేందర్ రెడ్డి, మాజీ డిసిసి చైర్మన్ ఎస్ నరేందర్ రెడ్డి , , మాజీ ఎంపిటిసి వడ్ల లక్ష్మీపతి, పి హరీష్, పల్లె రవికాంత్ , , బ్యాగరీ సంజీవులు, దార జ్ఞానానందం, భాగయ్య, వీరారెడ్డి, లిబర్టీ యూత్ సభ్యులు ప్రవీణ్ , నవీన్, ప్రకాష్, సురేష్, సందీప్, వినయ్ కుమార్, ప్రవీణ్ కుమార్, భాస్కర్, ఎస్ రాజు, గ్రామ పెద్దలు సమక్షంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసి మాజీ చైర్మన్ ఎస్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ బి.ఆర్ అంబేద్కర్ భారత జాతీయ కాంగ్రెస్ నాయకుడుగా భారతదేశానికి స్వాతంత్రం రావడం కోసం పోరాటం చేసిన గొప్ప యోధుడని రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్గా నియమితులై ఎన్నో దేశాల రాజ్యాంగాలను పరిశీలించిన గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని భారత రాజ్యాంగాన్ని రచించడంలో కీలక భూమిక నిర్వహించి భారత దేశ ప్రజల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిన్న ఘనపూర్ గ్రామానికి చెందిన వివిధ యూత్ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుద్దాం -: మురిమడుగు

జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ డిసెంబర్ 6

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని మురిమడుగు గ్రామపంచాయతీ లో భగవాన్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ మహానుభావుడు గారికి మురిమడుగు గ్రామపంచాయతీ అంబేద్కర్ సంఘం తరుపున గణమైన నివాళులు అర్పించటం జరిగింది,ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ప్రతి ఒక యువతరం అంబేద్కర్ మహానుభావుని జీవిత చరిత్ర తెలుసుకొని అతని అడుగు జాడల్లో నడవాలని సూచించటం జరిగింది,ఈ కార్యక్రమం లో తాజా మాజీ సర్పంచ్ ఇందనపల్లి భాగ్యలక్ష్మి,రాజలింగు ,తాజా మాజీ ఉప సర్పంచ్ జాడి రాజేశ్వర్ , గ్రామ పంచాయతీ సెక్రటరీ ఆత్రం జంగు మరియు గ్రామ ప్రజలు పాల్గొనటం జరిగింది.



## ఎమ్మార్పీఎస్ ఎం.ఎస్.పి. ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి

(జనసముద్రం న్యూస్ మునగాల:డిసెంబర్ 6)మునగాల: మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ విగ్రహంవద్ద ఎమ్మార్పీఎస్ ఎం.ఎస్.పి. ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు గుడిపాటి కనకయ్య మాదిగ అధ్యక్షతన, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం.ఎస్.పి. జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్యమాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజుమాదిగ,లు హాజరైవారు మాట్లాడుతూ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి దృఢమైన లిఖిత పూర్వకమైన, ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్నిఅందించిన మహానుభావుడుడాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ అని భారతదేశంలోనే ఎటువంటివర్గబేధాలు లేకుండా,లింగ బేధం లేకుండా అందరికీ సమాన హక్కులుకల్పించినమహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని అంద´రూ కూడా నేటి సమాజంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, కొందరివాడు కాదనిఅందరివాడిగా భారతప్రజలు స్వీకరించాల్సిన బాధ్యతఅని ప్రతి ఒక్కరిపై ఉందని ఈసందర్భంగాగుర్తు చేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండలఇన్చార్జి లంజపల్లి శ్రీను మాదిగ, సామాజిక కార్యకర్త గంధం సైదులు, బీఎస్పీ కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు మాతంగి ఏసుబాబు,మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు సిద్ర శ్రీను,మొలుగూరి వెంకటేశ్వర్లు, తాళ్లపాక వీరబాబు, సూరపల్లి శ్రీను, పడిశాల నాగరాజు ,గద్దల అశోక్ మాదిగ, గద్దల వీరబాబు, వివిధ పత్రికల విలేకరులు పాల్గొన్నారు.

# గృహ జ్యోతి పథకం విద్యుత్ వినియోగదారుల పాలిటవరం.

### - మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్.



మెదక్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 06 ( జన సముద్రం న్యూస్):-శుక్రవారం మెదక్ పట్టణం టీఎస్ ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు ఆరో రోజులో భాగంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గృహ జ్యోతి పథకం పథకంపై కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 1 లక్ష ,26 వేల గృహాలకు 31.36 కోట్ల వరకు గృహ జ్యోతి విద్యుత్ వినియోగదారులు వినియోగించుకున్నారని ,ఇంకను 12,000 మంది గృహ జ్యోతిలో నమోదు కావాల్సి ఉందని విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారులు నియమించి పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామన్నారు వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు 92.72 కోట్లు ఎస్సీ ఎస్టీ వినియోగదారులకు 3.35 కోట్లు , నాయి బ్రాహ్మణులు, రజకులకు 3.22 విద్యుత్ వినియోగం ద్వారా లబ్ధి చేకూరింది అన్నారు.జిల్లాలో వందశాతం గృహ జ్యోతి పథకం అమలైందని చెప్పారు కరెంటు రైతులకు కోతలు లేకుండా. నిరంతరాయ విద్యుత్ అందించి సమృద్ధిగా పంటలు పండించడం జరిగిందని పంజాబ్, ఆంధ్రప్రదేశ్,రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. రేషన్ కార్డు కలిగి కుటుంబాలకు200 యూనిట్ల వరకు జీరో బిల్లు అందిస్తున్నట్టు చెప్పారు. పేదల సంక్షేమమే ఎజెండాగా రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీల పథకాలను అమలు చేస్తుందన్నారు. రజకులకు ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకుగృహ జ్యోతి ఉచిత విద్యుత్ పథకం ఎంతగానో ఉపయోగ



పడుతుందని చెప్పారు.జిల్లాలో 8 సబ్ స్టేషన్స్ కొత్తగా రావడం జరుగుతుందని 25 కెవి, 63, 160 ట్రాన్స్ఫార్మర్స్ లో వోల్టేజ్ నిర్మూలనకు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు సమావేశాలలో మాట్లాడిన విధంగా ప్రభుత్వ పథకాల ద్వారా 500 రూపాయలకు వంటగ్యాస్, ఫ్రీ బస్ గృహ జ్యోతి ద్వారా ఉచిత విద్యుత్ ఈ పథకాల ద్వారా ఒక కుటుంబం నెలకు 10,000 ఆదాయం రాయితీపొందుతున్నారని చెప్పారు.కరెంటు కోతలు లేకుండా నిరంతరాయ విద్యుత్ అందిస్తూ, విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు పునరుద్ధరిస్తూ ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ విద్యుత్ శాఖ యొక్క సేవలు అభినందనీయమని కొనియాడారు. జిల్లాల గృహ జ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సూపరిండెంట్ డిస్కం శంకర్, డి ఈ ఆపరేషన్ మెదక్ చాన్ షరీఫ్ బాషా, తూప్రాన్ డి. ఈ ఆపరేషన్ గరుత్మంత రాజు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా బీసీ ఎస్టీ మైనార్టీ సంక్షేమసంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శిగా రమేష్

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 06: ప్రతినిధి



సమాజంలో జరుగుతున్న అన్యాయలపై ప్రశ్నిస్తూ నిత్యం ప్రజా సంక్షేమం కోసం పరితపించే తూర్పు రమేష్ యొక్క సేవ భావాన్ని సమాజం పట్ల ఆయనకు ఉన్న అంకితభావాన్ని గుర్తించి తూర్పు రమేష్ కు ఆల్ ఇండియా బిసి ఎస్ సి ఎస్ టి మైనారిటీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందచేసినా అల్ ఇండియా బిసి ఎస్ సి ఎస్ టి మైనారిటీ సంక్షేమ సంఘము అధ్యక్షుడు కొత్త విజయ్ భాస్కర్. ఈసందర్భంగా తూర్పు రమేష్ మాట్లాడుతూ నా మీద నమ్మకం తో ఇంత పెద్ద బాధ్యత నాకు అప్పగించిన ఆల్ ఇండియా బిసి ఎస్ సి ఎస్ టి మైనారిటీ సంక్షేమ సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తేలుపుతున్నాను. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నీతి నిజాయతీగా పని చేస్తానని తెలియచేశారు .



## కోట్లాది గుడిసెల్లో నిరంతరం వెలిగే జ్ఞాన దీపం -డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి :భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో భరత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని , బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ అణగారిన పీడిత ప్రజల జీవితాలను మార్చడానికి తన కుటుంబాన్ని తన ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా కృషి చేసిన మహనీయుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు, లొంగని ఆత్మగౌరవ పోరాటం తాకట్టు పడని తిరుగుబాటు అనితర సాధ్యమైన మహోత్తర త్యాగం కోట్లాది గుడిసెల్లో నిరంతరం వెలిగే జ్ఞాన దీపం బిఆర్ అంబేద్కర్ అని అన్నారు, ఈ కార్యక్రమానికి గంజి సందీప్, పండుగ కిరణ్, ఎస్.కె యాకూబ్, ఎస్.కె హైమద్, ఉడుత రాజు, ఎడ్ల వెంకటేష్, పల్లెపాటి హరిశంకర్, పల్లెపాటి స్వామి, పల్లెపాటి బాలరాజ్, రాంపల్లి సుధాకర్ తాజ్పూర్ గ్రామ ప్రజలు తదితరులు అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.



## రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులుగా పులి వెంకటేశం

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:భువనగిరి మండలం ముత్తిరెడ్డి గూడెం కు చెందిన పులి వెంకటేష్ గారికి గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞానప్రతిష్ఠాన్ రాష్ట యువజన విభాగ అధ్యక్షులు కాలసాని సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో నిన్న గాంధీ భవన్ లో యువజన నూతనకమిటీ ఎన్నుకోవటం జరిగింది . ఈయొక్క సమావేశానికి ముఖ్య అతిధిగా గాంధీ సంస్థల చైర్మన్ శ్రీ గున్న రాజేందర్ రెడ్డి హాజరైనారు . వారు మాట్లాడుతూ గాంధీ గారి జీవిత విశేషాలు వారు దేశంకోసం వారి కుటుంబాన్ని ఎలా త్యాగం చేశారో వివరించారు. గ్రాణ స్వరాజ్యం , దేశం వర్ధిల్లాలంటే . సుస్థిర విద్య వైద్యం వ్యవసాయం అభివృద్ధి చెందాలని , నూతన యువజన నాయకులూ గ్రామీణ అభివృద్ధికి పాటుపడాలి అని చెప్పారు ఈ నూతనకమిటీలో మన జిల్లాకు చెందిన ముత్తిరెడ్డిగూడెం నివాసి పులి వెంకటేశం రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులుగా నియమితులైనరు . ఇట్టి కార్యక్రమంలో గాంధీ సంస్థల ప్రధాన కార్య దర్శి యానాల ప్రభాకర్ రెడ్డి , రాష్ట్ర సమన్వయ కార్యదర్శి శ్రీ మెరుగు మధు తడితర రాష్ట్ర నాయకులు పాల్గొనటం జరిగింది



## ఘనంగా "బాబాసాహెబ్ డాక్టర్. బి. ఆర్ . అంబేద్కర్ "వర్ధంతి వేడుకలు ఘనంగా నివాళులు

అర్పించిన డాక్టర్.నెమ్మాది ఉపేందర్..%ఁ% అమరగాని సరిత

జన సముద్రం న్యూస్ మునగాలప్రతినిధి డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా, ప్రాథమిక పాఠశాల తాడువాయి తండా నందు ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యా యులు డాక్టర్. నెమ్మాది ఉపేందర్ మాట్లాడుతూ.. డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ జీవితంటీ బడుగు, బలహీన వర్గాలకు, పేదలకు ఎంతో స్ఫూర్తిదాయకమని, ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ఎదగాలని..అన్నారు. బాబాసాహెబ్ బి.ర్.అంబేద్కర్ భౌతికంగా మనకు దూరమైనప్పటికీ, "భారత రాజ్యాంగం "రూపంలో ప్రతి భారత పౌరునికి "రక్షణ కవచం"గా ఉంటూ చిరస్మరనీ నీయుడిగా చరిత్రలో నిలిచిపోయారు.. ఈ దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామ్యవాదం, సమాఖ్య స్ఫూర్తి కి, ప్రతిరూపం బాబాసాహెబ్ డాక్టర్. బి. ఆర్.అంబేద్కర్ జీవితం "అని అయన అన్నారు.అనంతరం బాబాసాహెబ్ బి. ఆర్. అంబేద్కర్ చిత్ర పటానికి పూలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమరగాని సరిత,అంగన్వాడీ టీచర్ మాలోత్ రాణి, ఆయా తులసి, మధ్యాహ్న భోజన ఏజెన్సీ సైదమ్మ, స్కావెంజర్ భీముడు, యువకులు కృష్ణ, సాయి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు..



## నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు షానూర్

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.06,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:-హైదరాబాద్,మల్లాపూర్ విఎన్ఆర్ గార్డెన్లో శుక్రవారం రోజున తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు కుమార్తె వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా.వారితో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖాజా ఫసిఒద్దీన్,జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,జిల్లా కార్యవర్గ సభ్యులు జి.శ్రీనివాస్ పాల్గొన్నారు.



## జిల్లా పోలిస్ కార్యాలయంలో హోమ్ గార్డ్ రైసింగ్ డే వేడుకలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 6

మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో హోంగార్డ్ రైసింగ్ డే వేడుకల్లో జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ పాల్గొని కేక్ కట్ చేసి హోంగార్డులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....హోంగార్డులు స్వతంత్ర భారతదేశంలో స్వచ్ఛంద సంస్థగా 1946 డిసెంబర్ 6వ తేదీన ఏర్పాటు చేసింది భారత ప్రభుత్వం. కావున ప్రతి సంవత్సరం డిసెంబర్ 6వ తేదీన హోంగార్డు రైజింగ్ డే గా నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ముఖ్యంగా హోంగార్డులు సమయానసారంగా విధులకు హాజరవుతూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులతో సమానంగా పనిచేస్తున్నారని తెలిపారు. అన్ని క్లిష్టతరమైన బందోబస్తులు, శాంతి భద్రతల పరిరక్షణలో నిర్వహించే పోలీసుల అన్ని విభాగాల్లో హోంగార్డుల సైతం తమ వంతు సహకారం అందిస్తున్నారని తెలిపారు. తమకు కేటాయించిన విధులను సక్రమంగా పాటిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పీ విజయ్ ప్రతాప్, ఆర్.ఐ(హోమ్ గార్డ్) భాస్కర్, ఆర్.ఐ(వెల్ఫేర్) నాగేశ్వరావు, హోమ్ గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు




# స్థానిక ఎన్నికలకు సిద్ధమవుతున్న యువత

## - అస్త్రాలను సిద్ధం చేసుకుంటున్న ఆశావహులు

## - ఇప్పుడిప్పుడే మొదలవుతున్న ఎవరి ప్రయత్నాలు వారివే

మెదక్ జిల్లా ప్రతినిధి,కొల్చారం, డిసెంబర్ 06 (జన సముద్రం న్యూస్ ):-త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం సిద్ధమవుతుంది. దీనికి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఇప్పటికే ఆదేశించింది.సమగ్ర సర్వే నివేదిక రాగానే దాని ఆధారంగా ఓటర్ల జాబితాను కూడా రూపొందించి రిజర్వేషన్ల ప్రకటనకు సిద్ధం కావాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు వచ్చాయని తెలుస్తోంది. ఈ మేరకు క్షేత్రస్థాయిలో జాబితా తయారీకి శిక్షణ అందించేందుకు జిల్లాల నుంచి డాటా ఎంట్రీ ఆపరేటర్లను (మాస్టర్ ట్రైనర్లు)గా ఎంపిక చేసి హైదరాబాద్ కు పంపించాలని ఎస్ఈసీ జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో బీసీ గణన పూర్తయ్యాకే ఎన్నికలు నిర్వహిస్తారన్న కోణంలో ఆలోచించి మరో రెండు నెలల పాటు ఎలక్షన్స్ ఉండవనే అభిప్రాయంతో ఉన్న ఆశావహుల్లో కదలిక తీసుకువచ్చింది. దీంతో పల్లెల్లో రాజకీయం వేడెక్కింది. ఎన్నికల సందడి షురూ అయ్యింది. పోటీకి సై అంటున్న ఆశావహుల్లో సర్కారు నిర్ణయం ఆనందం కలిగిస్తుండగా.. పోటీ చేయాలనుకునే నేతలు తమ మద్దతుదారులతో సమాలోచనలు ప్రారంభించారు.ఆసక్తి కనబరుస్తున్న యువత..సర్పంచుల పదవీకాలం పూర్తయి సంవత్సరం కావస్తుండగా ఎంపీటీసీ, జడ్పీటీసీల పదవి కాలం కూడా నాలుగు నెలల క్రితం ముగిసిన విషయం తెలిసిందే. అయితే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుండడంతో ఆశావహులు ప్రజలను ఇప్పటి నుంచే మచ్చిక చేసుకునే పనిలో పడ్డారు. గతంలో ఉన్న రిజర్వేషన్ మారితే ఎవరు పోటీ చేయాలని ? మారక పోతే ఎవరు బరిలో ఉంటారు ? అనే విషయాల పై గ్రామాల్లో జోరుగా చర్చలు జరుగుతున్నాయి. ఈ సారి ఎన్నికల్లో పోటీ చాలా రసవత్




# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం-: జన్నారం

జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ డిసెంబర్ 6

మంచిర్యాల జిల్లా జన్నారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పలు పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శుక్రవారం ఉదయం జన్నారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ సంఘ అధ్యక్షులు భరత్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడు అంబేద్కర్ను ఆదర్శంగా తీసుకొని ముందు అడుగు వేద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు ,పలు పార్టీల నాయకులు, మరియు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 6

మహబూబాబాద్ పట్టణ పరిధిలోస్థానిక ఎన్టీఆర్ గ్రౌండ్లో ఘనంగా జరిగాయి.ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ డోలి సత్యనారాయణ గారు భారతదేశానికి ఒక రాజ్యాంగాన్ని ఇచ్చి విలువలు సాంప్రదాయాలు కాపాడి ప్రపంచంలోనే అత్యున్నత రాజ్యాంగంగా తీర్చిదిద్ది మనకు అందించారు. దానివల్ల ప్రస్తుతం భారతదేశంలో అన్ని రకాల హక్కులు పొందుతూ మనం ఒక అభివృద్ధి చెందే దేశం దశలో ముందుకెళుతున్నాం. రాజ్యాంగం ఇచ్చిన అంశాలను ప్రస్తుత ప్రభుత్వాలు కచ్చితంగా అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈనాటి కార్యక్రమానికి అధ్యక్షులుగా నామిరెడ్డి వెంకటరెడ్డి వ్యవహరించగా ఇట్టి కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు మైసా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య ,కోశాధికారి సోమ విష్ణువర్ధన్, దర్శనం రామకృష్ణ, చుంచు శ్రీశైలం, హట్యా నాయక్, మద్దర్లరాజన్న, శ్రీనివాస్ రెడ్డి, నరసింహారావు,వెంకన్న, కోడెం శ్రీనివాస్, పూజారి వెంకటేశ్వర్లు, దేవ్ సింగ్, మధుసూదన్ రావు, వెంకటేశ్వర్లు, మేడ వెంకట్, రావిష్, దామోదర్, బిక్షం, రామచంద్రు తదితరులు పాల్గొని నివాళులర్పించినారు.



# స్వయంగా ట్రాఫిక్ క్లియర్ చేసిన రాచకొండ భువనగిరి డీసీపీ రాజేష్ చంద్ర

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం లోని చందుపట్ల గ్రామం లో భార్య భర్త ల మధ్య గొడవలు జరిగి వివాహిత ఉరివేసుకొని చనిపోవడం తో భువనగిరి పట్టణం లోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట రాస్త రోకో నిర్వహించడం జరిగింది. దానితో భారీగా కిలోమీటర్ల కొద్ది ట్రాఫిక్ జాం అయ్యి సాధారణ ప్రజలకు ఇబ్బంది కలగడం తో విషయం తెలుసుకున్న రాచకొండ డీసీపీ రాజేష్ చంద్ర స్వయంగా వచ్చి ట్రాఫిక్ క్లియర్ చేసి సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చేసారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం నీలం పద్మ

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన విజయోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ గారి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి గారు ఎనుముల రేవంత్ రెడ్డి గారి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారికి మరియు మంత్రివర్యులకు పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి ప్రభుత్వ విప్పు ఆలేరు శాసనసభ్యులు బీర్లయ గారికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి పాలాభిషేకం మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మరియు బస్టాండ్ లో మహిళా ప్రయాణికులుకు మిఠాయిలు పంచి ప్రజాపాలన విజయోత్సవాలను జరుపుకోవడం జరిగింది. మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తెలంగాణ రాష్ట్ర ప్రజా పరిపాలన విజయోత్సవాల వేడుకలు పురస్కరించుకొని భువనగిరి అంబేద్కర్ చౌరస్తా దగ్గర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి హయాంలో నిరుపేద కుటుంబాలకు కార్పొరేటర్ స్థాయిలో వైద్యం అందజేయడం ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని ముఖ్యంగా మహిళలకు రైతులకు యువకులకు పెద్ద పీట వేస్తుందని పద్మ గారు అన్నారు. ఇటు బిజెపి వాళ్లకు అటు బిఆర్ఎస్ వాళ్లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక తిక్కతికగా మాట్లాడుతున్నారని పది సంవత్సరాలు మీరు చేసింది ఏముందని ప్రశ్నించారు. ఈ




కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ హవెజ్ చిస్తి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మాజీ చైర్మన్ రాష్ట్ర నాయకులు నీలం వెంకటస్వామి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్ జిల్లా కార్యదర్శి లక్ష్మి. బ్లాక్ అధ్యక్షురాలు స్వరూప మాజీ కౌన్సిలర్ మంజుల మండల అధ్యక్షురాలు పి రజిత పట్టణ అధ్యక్షురాలు స్వాతి పద్మ మంజుల కళ్యాణి లక్ష్మి బాలేశ్వరి బాలమని కవిత మంగమ్మ శిరీష మొదలగు వారు పాల్గొన్నారు.

# టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా మరియు పీస్ ఫోరం ట్రస్ట్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో సంయుక్త గా కన్స్యూమర్ అవేర్నెస్ ప్రోగ్రాం

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:యాదాద్రి భువనగిరి లో గల సిద్దార్థ ఐ టీ ఐ కళాశాలలో టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా మరియు పీస్ ఫోరం ట్రస్ట్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో సంయుక్త గా కన్స్యూమర్ అవేర్నెస్ ప్రోగ్రాం ను నిర్వర్తించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీ అరుణ్ కుమార్ మరియు స్థానిక 26వ వార్డ్ కౌన్సిలర్ శ్రీ ఈరపాక నర్సింహా గారు,పీస్ ఫోరం ట్రస్ట్ హైదరాబాద్ తరపున మేనేజింగ్ ట్రస్ట్ శ్రీ హలిగ దయానంద్ గారు,సి.ఈ.ఓ శ్రీ బండారు అశోకవర్ధన్ గారు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కే. మోహన్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భువనగిరి టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీ అరుణ్ కుమార్ గారు మాట్లాడుతూ చదువుకునే విద్యార్థిని, విద్యార్థులు అందరూ కూడా చదువు పైననే దృష్టి పెట్టాలని ఏ వయసు వారు వారికి అప్పగించిన పనులను వారు సంపూర్ణంగా నిర్వర్తించాలని సూచించారు. తల్లిదండ్రులు మన పైన పెట్టుకున్న ఆశలను నిర్వర్తించుటకు కృషి చేయాలని, మనకు ఇచ్చినటువంటి సమయాన్ని సద్వినియోగపరుచుకోవాలని సూచించారు, ఈ రోజుల్లో మన చేతిలోనే ప్రపంచాన్ని చూస్తున్నామని దానివల్ల మన జ్ఞానాన్ని పెంపొందించుటకు ఉపయోగించుకోవాలని మొబైల్ ఫోన్ల వల్ల కొన్ని సైబర్ నేరాలు జరుగుటకు అవకాశాలు మెండుగా ఉన్నాయని, మనకు వచ్చు మెసేజ్ లను లింకులను జాగ్రత్తగా గమనించాలని మన ఓటీపీలను,పిన్ నెంబర్లను ఎవరికి కూడా షేర్ చేయవద్దని అలా చేయడం వల్ల ఫోన్ లో ఉన్నటువంటి మన సమాచారం మొత్తం కూడా తస్కరించబడి మన బ్యాంక్ అకౌంట్ లో ఉన్నటువంటి నగదు నిల్వలను కూడా కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఇలాంటి సమయాల్లోనే మనము అపరిచిత వ్యక్తుల నుండి వచ్చు కాల్స్ ను స్వీకరించవద్దని, ఒకవేళ అంతర్జాతీయ కాల్స్ ను లిఫ్ట్ చేయవద్దని మన భారతదేశం నుండి వచ్చు కాల్స్ లందు ప్లస్ నైన్ వన్ (o91)అనే ముందు నెంబర్లను గమనించాలని, లేనియెడల మనము ఎలాంటి కాల్స్ ను స్వీకరించవద్దని, విద్యార్థినీ విద్యార్థులకు తగు సూచనలు సలహాలను ఇవ్వడం జరిగింది. పీస్ ఫోరం ట్రస్ట్ హైదరాబాద్ మేనేజింగ్ ట్రస్ట్ శ్రీ హోలీగా దయానంద్ గారు మాట్లాడుతూ ఈ ఇంటర్మీడియట్ అనేది మనకు పిల్లర్స్ లాంటిదని ఇక్కడ మనం గట్టిగా ఉంటేనే మన 'పై' చదువులు చక్కగా ఉత్తీర్ణులు కావడానికి ఉపయోగపడుతుందని, మొబైల్ ఫోన్స్ వల్ల మంచి ఉంది-జాగ్రత్తగా లేకుంటే పెద్ద ప్రమాదం కూడా పొంచి ఉంటుంది అని తెలిపారు. అలాగే పీస్ పోరం ట్రస్ట్ సి ఈ ఓ శ్రీ బండారు అశోక్ వర్ధన్ గారు మాట్లాడుతూ ట్రాయ్ ఎవరికీ కూడా ఇంటి పైన ట్రవర్లను నిర్మించుకోవడానికి రికమెండ్ చేయదని మరియు అనుమతులు ఇవ్వదని డైరెక్ట్ గా ఎవరికి కూడా ఫోన్ చేయదని తెలిపారు. మరియు ఎప్పుడైనా మనకు సైబర్ క్రైమ్ జరిగినట్లయితే వెంటనే మనము ఒకటి తొమ్మిది మూడు సున్నాకు(1930) హెల్ప్ లైన్ ద్వారా సమాచారాన్ని తెలపాలని చెప్పారు. అలాగే మన ఫోన్ లను గనుక మనం పోగొట్టుకున్నట్లయితే సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ అనే పోర్టల్ లో మన సమాచారాన్ని




మొబైల్ యొక్క ఐఎంఈఐ నెంబర్ను తెలిపినట్లైతే మన మొబైల్ ఫోన్ తిరిగి పొందవచ్చే అవకాశాలు ఉంటాయని వివరించారు. అలాగే సైబర్ నేరగాళ్లు కొరియర్ వచ్చిందని అందులో మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉందని మనల్ని మోసం చేసే అవకాశాలు కూడా ఉంటాయని, డబ్బులు పంపమని కూడా బెదిరింపులకు పాల్పడే అవకాశం ఉందని సవివరంగా తెలిపారు.ఈరోజుల్లో మన మొబైల్ నుండి జీపే, గూగుల్ పే ద్వారా ఇతరులకు మనము డబ్బుల ప్రక్రియను కొనసాగిస్తున్నామని, మన పిన్ నెంబర్ ను కేవలం డబ్బులు పంపడానికి ఉపయోగించాలని, మన స్క్రీన్ లపై అప్పుడప్పుడు రిసీవ్ మనీ అని కూడా వస్తుందని, ఆ సమయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి అని ఒకవేళ మనకు డబ్బులు వస్తున్నాయని మన పిన్ నెంబర్ గనుక ఎంట్రీ చేస్తే మన ఖాతాలో ఉన్నటువంటి డబ్బు మన చేతులతో మనమే పోగొట్టుకున్న వాళ్ళం అవుతామని వివరించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధులు గా పాల్గొన్న భువనగిరి టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీ అరుణ్ కుమార్ ను, కౌన్సిలర్ శ్రీ ఈరపాక నర్సింహా గారిని,ప్రిన్సిపాల్ శ్రీ మోహన్ రెడ్డి గారాలను పుష్ప గుచ్చలు ఇచ్చి అత్మీయంగా సన్మానించాడము జరిగింది.పీస్ ఫోరమ్ ట్రస్ట్ మేనేజర్ శ్రీమతి షాకిరా గారు ఎం. సుధాకర్ తదితరులు కూడా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సిద్దార్థ ఐ టీ ఐ లెక్చరర్స్ కు, 200 మంది విద్యార్థులకు స్మార్ట్ ఫోన్లు కు వచ్చు మెస్సేజ్ లను,ఆన్ వాంటెడ్ కాల్స్ లపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# గురుకులాలలోకి పోకుండా గేట్లను తాళం వేయడం దుర్మార్గం

**తప్పులను కప్పుపుచ్చుకోవడానికి గురుకుల పాఠశాలలో గేట్లు తాళం వేయడం సిగ్గుచేటు**

**బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్**

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.06,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను తెలుసుకునేందుకు వెళ్లిన బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకులను గేటు వద్ద నిలబెట్టి తాళం వేయడం దుర్మార్గం అని బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్ అన్నాడు.శుక్రవారం రోజున మండల కేంద్రంలో సోషల్ వెల్ఫేర్ మహాత్మ జ్యోతిరావు పూలే గురుకురాలు,బిఆర్ఎస్వి గురుకుల బాటలో భాగంగా సందర్శించడానికి వచ్చిన వారిని ప్రిన్సిపాల్ అనుమతించకపోవడంతో పాఠశాల గేటు ముందు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జక్కి నగేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని గురుకుల పాఠశాలలు,వసతి గృహాలు కెవిబిజీవిలో మిడ్ డే మిల్స్ పథకంలో ఆహారం,వాటర్ కల్తీ విద్యార్థులు ఫుడ్ ఫుడ్ పాయిజన్ ఐ హాస్పిటల్ పాలు అవుతున్నారు. గురుకుల పాఠశాలలను సందర్శించి మౌలిక వసతుల గురించి తెలుసుకోవడానికి వెళితే అక్కడ ప్రిన్సిపల్,టీచర్ మీకు పర్మిషన్ ఉంటేనే లోపలికి రండి,లేకుంటే రావడానికి వీలు లేదని గేటుకు తాళం వేశారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా గురుకులాలు పాఠశాలలో సంక్షేమ హాస్టల్లలో విద్యార్థులు చాలామంది మరణించారని అయినా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.ఇంతవరకు రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం విడ్డూరం అని పేర్కొన్నారు.రాష్ట్రంలో విద్య వ్యవస్థ గాడి తప్పిందని,అస్తవ్యస్తంగా మారిన




గురుకుల పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించాలన్నారు.గురుకులాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనంతో పాటు మౌలిక వసతులు కల్పించాలని వారు కోరారు.గురుకుల పాఠశాలకు విచ్చేసిన విద్యార్థులు,తల్లిదండ్రులతో మాట్లాడి గతంలో కెసిఆర్ ప్రభుత్వంలో అమలు చేసే విధంగా ఈ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా చర్యలు చేపడతామని విద్యార్థుల తల్లిదండ్రులకు భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు పచ్చిమట్ల వంశీ గౌడ్,ఎండి.మున్నా,గోరికంటి వేణు,మర్రి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# గంగారం లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మార్ పియస్

మహబూబాబాద్ జిల్లాజన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం డిసెంబర్ 6 ఈ రోజు గంగారం మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ కు ఎమ్మార్ పియస్ గంగారం మండల అధ్యక్షులు మెంతినీ సురేష్ మరియు మండల కమిటీ.ఉపాధ్యాయ ఆటో యూనియన్ ఆధ్యర్యంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి అంబేద్కర్ కు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మార్ పీయస్ మండల అధ్యక్షులు మెంతినీ సురేష్ మాట్లాడుతు అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాణంలో దళితులు బడుగు బహీనవర్గాలకు మాత్రమే కాకుండా అన్ని వర్గాలకు హక్కులు కల్పించిన గొప్ప మేధావి అని నిరంతర అధ్యయనం చేయడం వల్ల ప్రపంచ జ్ఞానాన్ని అర్థం చేసుకొని ఈ మానవాళికి మనుగడ దారి చూపించిన మహా యోధుడు అని అంబేద్కర్ మనకు ఎంతో మేలు కల్పించారని.అంబేద్కర్ భౌతికంగా మన మధ్యన లేకపోయినప్పటికీ రాజ్యంగా ప్రతిఫలం రూపంలో బ్రతికే ఉన్నారని అంబేద్కర్ ఆశయాలను సాధించాలని కొనియాడారు.మరియు ఎస్సి వర్గీకరణ అమలు చేయాలని విద్య.ఉద్యోగ ఆర్థిక.మరియు రాజకీయ రంగాలలో సరైన న్యాయం చేయాలని కోరుతూ త్యరలో ఎస్సి వర్గీకరణ పై రిటైర్డ్ హైకోర్టు జడ్జి కమిషన్ డాక్టర్ జస్టిస్ సమీము అక్తర్ కు వినతి పత్రం అంద చేస్తామని.రాజ్యాంగం ద్వారా వచ్చే రిజర్వేషన్లు ఫలాలు జనాభా దామాషా ప్రకారం దక్కకపోవడంతో రిజర్వేషన్ ఫలాలు ఎస్సి కులాల అన్నింటికీ అందేలా న్యాయం జరగాలని అన్ని రంగాలలో సమాన వాత దక్కాలని అందుకోసం ఎస్సీలలో ఎ.బి. సి. డి వర్గీకరణ జరగాలని గత 30 సం.రాలుగా ఎమ్మార్ పియస్ న్యాయ పోరాటం చేస్తుందని.ఎస్సి వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని గత ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 1999 లో వర్గీకరణ అమలుకు గత ప్రభుత్వం ఆర్డినెన్సు తీసుకురావడం మూలాన 2000 సం.నుండి 2004 వరకు వర్గీకరణ అమలు చేయడం జరిగింది.ఎస్సి వర్గీకరణ అమలైన నాలుగు సం.రాలలో 23 వేల ఉద్యోగాలు మాదిగ.మాదిగ ఉప కులాలకు దక్కాయని.అంటే కాకుండా.ఐ ఎఎస్. ఐపియాస్.ఇంజినీరింగ్ అనేక విద్య అవకాశాలు మాదిగలకు సమాన వాటా రావడం



జరిగిందని.2004 సం.తర్వాత బిల్లును సుప్రీం కోర్టులో కేసు వేసి కొట్టిపించడం జరిగిందని.గుర్తు చేశారు.2024 ఆగస్టు 1 న సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ఏదైతే 2000 సం.నుండి 2004 సం.వరకు ఏ విధంగా అయితే వర్గీకరణ అమలు జరిగిందో అదే స్థాయిలో వర్గీకరణ అమలు చేయాలని రాష్ట్రాలకు భాద్యతగా సుప్రీం కోర్టు ఇవ్వడం జరిగిందని.ఆగస్టు 1 వ తేదీన సుప్రీం కోర్టు ఎస్సి వర్గీకరణ మీద ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ అసెంబ్లీలో ప్రకటన ప్రస్తుతం భర్తీ కాబోతున్న ప్రతి నోటిఫికేషన్లు లో ఎస్సి వర్గీకరణ అమలు చేస్తామని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. డియ సి.గ్రూప్ 1.4.లలో తీవ్రమైన అన్యాయం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్ పిఎస్స్ గంగారం మండల అధ్యక్షులు మెంతినీ సురేష్ అధికార ప్రతినిధి దార చిరంజీవి ఆర్గనైజర్ పరికా కిరణ్ ఉపాధ్యక్షులు మెంతినీ వెంకన్న రామస్వామి.యాకయ్య దార రామస్వామి యూత్ నాయకులు స్టాలిన్ పాల్ దాస్.ఆటో యూనియన్ సభ్యులు ఎమ్. డి అజీమ్ చారి రాజు.తదితరులు పాల్గొన్నారు.

## హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అఖండభిషేకాలు

## చండీయాగం హోమం పల్లి వేట పంబ ఆరట్టు మహోత్సవం..



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
శ్రీ ధర్మశాస్త్ర హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం నందు వ్యవస్థాపక చైర్మన్ అయిత రాములు అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు గార్ల ఆధ్వర్యంలో హాలో వ్యవస్థాపక చైర్మన్ అధ్యక్షతన ""విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కార్యక్రమం భాగంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 7th సుబ్రహ్మణ్య షష్టి, డిసెంబర్20th పల్లి వేట మహోత్సవం మరియు, డిసెంబర్ 21 th పంబ ఆరట్టు మహోత్సవం ను అంబారి ఊరేగింపు ద్వారా పురవీధుల గుండా భువనగిరి పెద్ద చెరువులో అఖండనవాభిషేకాలు ఘనంగా నిర్వహించబడును, మరియు డిసెంబర్ 25,26 th వేద బ్రాహ్మణ పండితులతో స్థా పిత దేవత హోమములు చండీ హోమముపూర్ణాహుతి,అభిషేకములుజరుగును.డిసెంబర్ 27th రోజున 1246 కళాశాలతో సహస్ర కళాశాభిషేకం అయ్యప్ప స్వామి మూల విరాట్ కు దాతల దంపతుల వారి స్వహస్తాలచే అభిషేకం జరుగును.నవంబర్ 16 th నుండి జనవరి 14 వరకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరుగును,ఆర్గనైజింగ్ సెక్రటరీ పెళ్లిరోజు సందర్భంగా చీకటి మల్ల రాములుగురుస్వామి -రేణుక దంపతులను,ఆలయ కమిటీ తరపున సన్మానం చేయడం జరిగింది. మరియు అక్కెనపల్లి వెంకటాచారి – కల్పన ( మోత్కూర్) ఇట్టి కార్యక్రమము శ్రీ రాజీవ్ నంబూద్రి మరియు దిడ్డి సత్యం గురు స్వామి గార్ల ఆధ్వర్యంలో ఘనంగా పడిపూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ మంచాల ప్రభాకర్ మరియుప్రచార కార్యదర్శి పాలకుర్తి వేణుమాధవ్ ఉపాధ్యక్షులు చింత రవి, ఎం పల్ల బుచ్చిరెడ్డి సభ్యులు పోకల సోమన్న జీడిగం లక్ష్మయ్య, సుగ్గుల చంద్రశేఖర్, పోల శ్రీనివాస్, బచ్చు నరేందర్ మంచాల రిషికేష్ తదితరులు పాల్గొన్నారు వాసవి క్లబ్ అధ్యక్షులుఆకుల రమేష్, చంద్రశేఖర్ ఈ కార్యక్రమంలో భాగంగా అన్న ప్రసాద పంపిణీలో 600 మంది బిక్ష స్వీకరించడం జరిగింది.

## అరుణోదయ సంస్కృతి సమైక్య రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయండి



మహబూబాబాద్: జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 6
మహబూబాబాద్ పట్టణ పరిధిలో ఈనెల ఎనిమిదో తారీఖున వరంగల్ జిల్లా నర్సంపేటలో జరుగు అరుణోదయ సంస్కృతిక సమైక్య రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని మహబూబాబాద్ జిల్లా న్యూ డెమోక్రసీ ఆఫీస్ లో అరుణోదయ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అరుణోదయ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ బద్దుల పాపన్న మాట్లాడుతూ... 1980 సంవత్సరంలో అరుణోదయ మొదటి మహాసభలు జరిగాయి. అరుణోదయ సంస్కృతిక సమైక్య ప్రధానంగా బూర్జువా భూస్వామ్య సామ్రాజ వాదుల సంస్కృతిని ధ్వంసం చేసి ప్రజా పోరాట సంస్కృతిని విప్లవ కళా సంస్కృతిలను నెలకొల్పాలని లక్ష్యంతో అరుణోదయ సంస్కృతిక సమైక్య పురుడు పోసుకుందని ఆయన అన్నారు. 70వ దశకంలో ఉస్మానియా ఇంజనీరింగ్ విద్యార్థి కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ చొరవతో 1974లో అరుణోదయ మొగ్గ తొడిగింది. హైదరాబాదులో ప్రారంభమైన సంస్థ కార్య స్వలాపాలు ఇతర జిల్లాలకు విస్తృతమై 1980లో ఒంగోలులో తన ప్రథమ మహాసభ జరుపుకొని రాష్ట్రస్థాయి నిర్మాణాన్ని అరుణోదయ ఏర్పాటు చేసుకుంది. ఆనాటి నుండి నేటి వరకు పీడిత ప్రజా పోరాటాలను గానం చేసే సంస్థగా రాష్ట్రంలో అరుణోదయ సంస్కృతిక సమైక్య శ్రామిక ప్రజలలో గుర్తింపు పొందిందని పాపన్న అన్నారు. ఈనెల 8న నర్సంపేటలో జరుగు అరుణోదయ సంస్కృతిక సమైక్య రాష్ట్ర జనరల్ కౌన్సిల్లో రాష్ట్ర నలుమూలల నుండి కళాకారులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కె మదార్, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే బాబన్న, అరుణోదయ నాయకులు తూర్పాటి లింగయ్య, తూర్పాటి వెంకన్న, గోనె భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జి.కొట్టాల గ్రామంలో "డా.బి.ఆర్. అంబేద్కర్" విగ్రహానికి నివాళులర్పించిన పామిడి ఎమ్మార్వో

## -పాల్గొన్న ప్రభుత్వ అధికారులు, మరియు గ్రామ ప్రజలు





జనసముద్రం న్యూస్ డిసెంబర్ 06 ( పామిడి రూరల్ ) స్థానిక పామిడి మండలం పరిధిలో ఉన్న జి.కొట్టాల గ్రామం నందు ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి కి నివాళులర్పించిన పామిడి ప్రభుత్వ అధికారులు, ఎమ్మార్వో శ్రీధర్ మూర్తి, పామిడి మండల కన్వీనర్ ముసలి రెడ్డి, మరియు గ్రామ సచివాలయ అధికారులు, మరియు జిల్లా ఎమ్మార్పీఎస్ఎస్ మండల అధ్యక్షుడు కె. శంకర్, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించ గ్రామ రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో ఎంఆర్ఓ శ్రీధర్ మూర్తి హాజరయ్యారు. గ్రామ సదస్సు కార్యక్రమంలో గ్రామంలో పలు సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో పర్యటించి, మురుగునీటి సమస్యలను, డ్రైనేజీ సమస్యలను, సిసి రోడ్లు సమస్యలను, తొందర్లోనే పరిష్కారం చేస్తానని ఎమ్మార్వో శ్రీధర్ మూర్తి మాట చెప్పారు. అనంతరం ఎస్సీ కాలనీలో పర్యటించి ఇల్లు, ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పామిడి మండల కన్వీనర్ ముసలి రెడ్డి, శ్యామ్ సుందర్, శ్రీనివాస్ రెడ్డి, మారుతి, సర్వేయర్ బాబా, గ్రామ విఆర్ఓ రాజారెడ్డి, నాగప్ప, గ్రామ ప్రజలు నాగార్జున, తిరుపాలు, సతీష్ తదితరులు కార్యక్రమంలో హాజరయ్యారు.

## 200 యేళ్ల చరిత్ర గల గ్రామదేవత విగ్రహం పునః ప్రతిష్ట

## కిభూమి పూజ చేసిన పుణ్య దంపతులు

## గ్రామస్తుల్లో వెల్లివిరిసిన ఆనందం



గోకవరం జన సముద్రం న్యూస్ డిసెంబర్ 06.
మండలంలోని రంప ఎర్రం పాలెం గ్రామం పేరు చెప్తేనే గ్రామ దేవతగా గత 200 సం. పైబడి ఉన్న సోమాలమ్మ తల్లి ఆలయం గుర్తుకు వస్తుంది ఎవరు ఎక్కడికి వెళ్ళినా ఏమి చేసినా గ్రామదేవత సోమాలమ్మా తల్లిని పూజించుకోవడం అనేది ఆ గ్రామస్తులు అందరికీ ఆనవాయితీ అంతటి మహిమగల సోమలమ్మ తల్లి ఆలయ విగ్రహం పాడుబడి పోవడంతో పాత విగ్రహ స్థానంలో నూతన విగ్రహంతో ఏర్పాటు చేయాలని కమిటీ సభ్యులు సంకల్పించడంతో దంగేటి వెంకటరత్నం అనే ప్రెసిడెంట్ పుణ్యస్త్రి పద్మావతి దంపతులచే శుక్రవారం తెల్లవారి జాము 04:34 నిమిషాలకు అనగా పంచమి తిథి శ్రావణ నక్షత్రం మంచి అమృత ఘడియలు కావడంతో పుణ్య దంపతులచే అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్ట శంకుస్థాపన చేపట్టడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామ దేవత సొమాలమ్మ తల్లి విగ్రహం పునః ప్రతిష్ట కి మాకు ఇంతటి అవకాశం కలగడం చాలా అదృష్టంగా భావిస్తూ గ్రామ దేవత గా 200 సంవత్సరాల క్రితం ప్రతిష్ట జరిగిందని ఇంతటి గొప్ప చరిత్ర కలిగిన అమ్మ విగ్రహాన్ని మా చేతుల మీదుగా పునః ప్రతిష్ట కి శంకుస్థాపన చేయడం జరిగిందని గ్రామమంతా సుభిక్షంగా చల్లగా ఉండాలని అమ్మవారిని ప్రత్యేకంగా పూజించి పునః ప్రతిష్ట కి సంకల్పించడం జరిగిందని పుణ్యం దంపతులు దంగేటి వెంకటరత్నం అనే ప్రెసిడెంట్ పుణ్యస్త్రి పద్మావతి లు తెలిపారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్ కి ఘనంగా నివాళులు అర్పించిన దొడ్డా





జనసముద్రంన్యూస్,
మాచర్ల, డిసెంబర్ 6
బడుగు,బలహీనవర్గాల ఆశాజ్యోతి, సమ సమాజ స్వాప్షికుడు, భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిసందర్భంగాఆమహనీయుడి కి మాచర్ల పట్టణంలోని 25వ వార్డుఇన్చార్జిదొడ్డా చందు ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

## శ్రీ వల్లి దేవసేన సమేతసుబ్రహ్మణ్యేశ్వర స్వామివారిషష్టి ఉత్సవాలు



(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురంనియోజకవర్గం ప్రతినిధి)
ద్వారకాతిరుమల, డిసెంబర్ 6:
ద్వారకా తిరుమల చిన్న వెంకన్న స్వామివారి దత్తత దేవాలయమైన శ్రీ వల్లీదేవసేనసమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.ఈ కార్యక్రమంలో భాగంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయం వద్ద శుక్రవారం ఉదయం స్వామివారికి నిత్యభిషేకము, అమ్మవారికి కుంకుమార్చన, బలిహరణ, కార్యక్రమాలను ఆలయ అర్చకులు రాము నిర్వహించారు.వేకువజాము నుండే భక్తులు పాల్గొని పూజలు నిర్వహించుకుని స్వామివారికి అభిషేకాలు చేసుకున్నారు. సాయంత్రం 6:30 గంటలకు ప్రత్యేక పలకపై స్వామి అమ్మవారి ఉంచి మేళతాళాలు మంగళ వాయిద్యాలు నడుమ వైభవముగా గ్రామోత్సవం నిర్వహించారు.భక్తులు స్వామి వారికి టెంకాయలు సమర్పించి హారతులు అందుకున్నారు.

## రెవెన్యూ సదస్సులో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ ధనుర్య



జనసముద్రంన్యూస్, వెల్దుర్తి, డిసెంబర్ 6 .
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండల కేంద్రంలో ఏపీ ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సురారి ధనుర్య హాజరయ్యారు. అలాగే వెల్దుర్తి మండల రెవెన్యూ అధికారులు, సిబ్బంది ,మండల ప్రజా పరిషత్ కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథక కార్యాలయ ఉద్యోగులు, డి ఆర్ డి ఏ వెలుగు ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులు, గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సును ప్రారంభించిన ఏపీ చీఫ్ విప్ జీవి





జనసముద్రంన్యూస్, డిసెంబర్ 6, పల్నాడు జిల్లా, వినుకొండ.
రాష్ట్ర ప్రభుత్వం గ్రామస్థాయిలో భూముల సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. దీనిలో భాగంగా బొల్లాపల్లి గ్రామం రామాలయం వీధిలో శుక్రవారం ఏర్పాటుచేసిన రెవిన్యూ సదస్సుకు ఏపీ అసెంబ్లీ చీఫ్ విప్ సీనియర్ శాసనసభ్యులు జీవి. ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై రెవెన్యూ సదస్సు ప్రారంభించారు. గ్రామ రెవెన్యూ పరిధిలోని భూ సమస్యలను బాధితుల నుండి అడిగి తెలుసుకుంటున్నారు. ఈ సదస్సులో ఆర్డిఓ, తహసిల్దార్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నరమాలపాడు గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సు కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి



జనసముద్రంన్యూస్, డిసెంబర్ 6.
దుర్గి మండలం,
ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులకార్యక్రమంశుక్రవారందుర్గిమండలంలోని నరమాలపాడు గ్రామంలో జరిగింది.
ఈ కార్యక్రమానికి మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే సదస్సు లో రెవెన్యూ అధికారులు, ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సులు



జనసముద్రం న్యూస్, డిసెంబర్06:
వెల్దుర్తి మండలం లో మన జాయంటు కలెక్టర్ గారు వచ్చి యున్నారు .ప్రజల యొక్క పట్టదారు పాస్ పుస్తకములు అవకతవకలు ఉంటె రైతులు అధికారులకు తెలియజేసి వాటికి వేణువెంటనే పరి స్కార మార్గంగా ఈ సదస్సుల ద్వారా రైతులకు తెలియజేసి ఉన్నారు. వెల్దుర్తి మండలం లోని ఆయా గ్రామాల్లో నుండి వచ్చిన రైతులు వారి సమస్యలు జేసీగారికి ఆర్జీ ల రూపంలో తెలియజేసి ఉన్నారు ఈకార్యక్రమంలో భాగంగా వెల్దుర్తి మండల రెవెన్యూ సిబ్బంధి అందరు పాల్గోని ఉన్నారు

## రెవెన్యూ సదస్సును ప్రారంభించిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి.





జనసముద్రం న్యూస్ డిసెంబర్ 6 :
దుర్గి మండలం అడిగొప్పల గ్రామం. రాష్ట్ర ప్రభుత్వం గ్రామస్థాయిలో భూముల సమస్యలనుపరిష్కరించేందుకుఏర్పాటుచేసినరెవిన్యూ సదస్సులను 06.12.2024 నాడు మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలం అడిగొప్పల గ్రామం నందు ఎమ్మెల్యే ప్రారంభించడం జరిగింది.
కార్యక్రమంలో భాగంగా ముందుగా రాజ్యాంగ నిర్మాత అయినా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్గారి చిత్రపటానికి నమస్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. గ్రామ రెవెన్యూ పరిధిలోని భూ సమస్యలను బాధితుల నుండి అడిగి తెలుసుకుంటున్నారు. సూపర్ 6 లో భాగంగా ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దుచేసి భూ రక్షణ కల్పించారు మరియు భూ సంబంధమైనవివాదాలనుపరిష్కరించుకోవటానికి ఈ రెవెన్యూ సదస్సులు గ్రామ ప్రజలకు రాష్ట్ర ప్రజలకు ఎంతో ఉపయోగకరంగాఉంటుందనితెలియపరచడం జరిగింది.
ఈ కార్యక్రమంలో గురజాల ఆర్డీవో దుర్గి మండలం తాసిల్దార్ ఇతర రెవెన్యూ సిబ్బంది మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్ 68 వర్ధంతి కార్యక్రమంలో జై భీమ్ సంఘ నాయకులు సభ్యులు





జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
గోపాలపురంనియోజవర్గంప్రతినిధి,
ద్వారకాతిరుమల, డిసెంబర్ 6:
భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ జై భీమ్సేవాసంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ గారి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు,
ఈకార్యక్రమంలోఎస్సీ.ఎస్టి.బీసీ.
బహుజన సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ వైస్ప్రెసిడెంట్ కొండా రమేష్ మరియు జిల్లా ఎస్సీ ఎస్టీబీసీ బహుజన సంక్షేమ సంఘం వైస్ ప్రెసిడెంట్ తాడేపల్లి రమేష్ మరియుజైభీమ్సేవా సంఘం కోశాధికారి ఉర్ల శీను కార్యదర్శి లక్ష్మణరావు వైస్ ప్రెసిడెంట్ పొంగులేటి నాగేశ్వరరావు అందుగుల రాములు పెనుమాల శ్రీను పూర్ణ అందుగుల వీర్రాజు పెనుమాల ఈసు మరియు డాక్టర్ సునీల్ బాబు, లక్క బత్తుల అనిలు, జై భీమ్ సేవా సంఘం నాయకులు ద్వారకా తిరుమల ఎస్సీ ఎస్టీ సంఘ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి 07/12/2024 శనివారం పర్యటన వివరాలు




జనసముద్రంన్యూస్, డిసెంబర్ 6, మాచర్ల, వెల్దుర్తి.
మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శనివారం పర్యటన వివరాలు ఇలా ఉన్నాయి. ఉదయం 10గం.ల 30ని.లకు 7వ మైలు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో జరిగే తల్లిదండ్రుల ఉపాధ్యాయుల మెగా సమావేశానికి హాజరవుతారు.
తిరిగి ఉదయం 11గం.లకు మాచర్ల పట్టణం పిడబ్ల్యూడి కాలనీలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు జరిగే తల్లిదండ్రుల–ఉపాధ్యాయుల మెగా సమావేశానికి హాజరవుతారు. అలాగే మధ్యాహ్నం 12:30 ని.లకు రెంటచింతలలోని వై.ఆర్.ఎస్ హైస్కూల్ నందు జరిగే తల్లిదండ్రుల–ఉపాధ్యాయుల మెగా సమావేశానికి హాజరవుతారని ఎమ్మెల్యే కార్యాలయం తెలిపింది.

## జమ్మలమడక అంగన్వాడి సెంటర్ నందు ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



మాచర్ల జనసముద్రం న్యూస్ నవంబర్ 6.
మాచర్ల మండలం జమ్మలమడక గ్రామంలో ఎస్సీ కాలనీ లోని అంగన్వాడి సెంటర్ నందు డాక్టర్ బి ఆర్అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగినది. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ నాగెండ్ల చిలకమ్మ మాట్లాడుతూ అంబేద్కర్ అందించిన సేవలు మరువలేనివని. ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చదువు ద్వారానే సమాజంలో మనిషి ఉన్నత శిఖరానికి చేరుతారని ఆమె అన్నారు.చిన్నలు పెద్దలు చదువు ద్వారా మంచి ఉన్నత విలువలు నైతిక విలువలు పెంపొందించుకోవచ్చు అని , అలాంటి ఎన్నో విలువలు కలిగిన విషయాలను రాజ్యాంగంలో చేర్చి,రాజ్యాంగాన్ని సృష్టించిన నిర్మాత డాక్టర్. బి ఆర్. అంబేద్కర్ అని ఆమె కొనియాడారు.సమాజంలో మనిషి స్వేచ్ఛగా స్వాతంత్రంగా విలువలతో కూడి జీవించడానికి రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా వడిత సీతమ్మ, కలివెల చిన్నమ్మాయి, పలువురు బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

# శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో నిరుపేద నిరుద్యోగులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు.

జనసముద్రం న్యూస్ మాచర్ల డిసెంబర్ 6. మాచర్ల నియోజకవర్గం, మాచర్ల ప్రాంత నిరుద్యోగులకు సువర్ణ అవకాశం. స్వామి వివేకానంద స్ఫూర్తితో శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో నిరుపేద, నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచిత కంప్యూటర్ శిక్షణను అందరి సహాయ, సహకారములతో మొదటి బ్యాచ్ దిగ్విజయంగా పూర్తి చేసామనీ తెలిపారు.

రెండవ బ్యాచ్ ఉచిత కంప్యూటర్ శిక్షణ ను (10.12.2024) మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి ప్రారంభిస్తున్నట్లు శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు.



కోర్సుపేరు . కంప్యూటర్ బేసిక్స్. శిక్షణ కాల వ్యవధి. 30 రోజులు.సమయము. సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు. ప్రాంగణము. స్వామి వివేకానంద సేవాశ్రమం, శ్రీశైలం రోడ్డు మాచర్ల . అర్హతలు.. 1. పదవ తరగతి పాస్ ఆర్ ఫెయిల్. 2 వయస్సు 18 నుండి 30 సంవత్సరాల లోపు ఉండాలి. 3. సంస్థ యొక్క నియమ నిబంధనతో శిక్షణను ముగించాలి. 4. క్రమశిక్షణతో నేర్చుకొని బాగుపడతాం అన్న వారు మాత్రమే రావాలన్నారు. కావున ఈ ప్రాంత ప్రజలు ఈ చక్కటి మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారని ఆశిస్తున్నామన్నారు.

సెల్.9440006813,
9346162835
పై నెంబర్లకు సంప్రదించగలరని తెలిపారు.

# 144 ఆంక్షలు కంపెనీకి వర్తించవా

**- 28వ తేదీన అఖిలపక్ష సమావేశానికి అనుమతి ఇవ్వాలి**
**- పోస్టర్ల తొలగింపు పై బాధితులు ఆగ్రహం**

గోకవరం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 6. మండలంలోని గుమ్మళ్లదొడ్డి గ్రామంలో అస్సాగో బాధితులు పత్రికా సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ,
గ్రామంలో తాము ఎదుర్కొంటున్న సమస్యల్ని శాంతియుతంగా పోస్టర్ల రూపంలో తెలియజేసే పౌర హక్కులకు కూడా అధికారులు విఘాతం కలిగించడం చాలా దారుణం అన్నారు. తమ గ్రామంలో ఏర్పాటు చేసిన కంపెనీ వల్ల అనేక ఇబ్బందులుంఎదుర్కొంటున్నప్పటికీ వాటికి పరిష్కారం చూపని అధికారులు, గంటల వ్యవధిలోనే పోస్టర్లను తొలగించడం దారుణం అన్నారు. తాము కంపెనీ వల్ల పడుతున్న ఇబ్బందులు రోజురోజుకు అధికమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో 144 అమలులో కంపెనీయాజమాన్యం నిర్వహిస్తున్న కార్యక్రమాలకు






అధికారులు ఏ విధంగా అనుమతులు ఇచ్చారని ప్రశ్నించారు. ఆంక్షల్ని ఇదే గ్రామంలో ఉన్న కంపెనీ పై కాకుండా కేవలం గ్రామస్తులకే పరిమితం చేస్తున్నారన్నారు. బాధితులపై ఆంక్షలు ఆపి, సమస్యల పరిష్కారానికి జిల్లాస్థాయి అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈనెల 28వ తేదీన గ్రామంలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటుకు అధికారులు అనుమతులు ఇవ్వాలని, దీనిపై త్వరలో అధికారులకు దరఖాస్తు చేయనున్నట్లు బాధితులు తెలిపారు. కంపెనీకి వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. నల్లజెండాలతో బాధితులు తమ నిరసనను తెలియజేశారు. గుమ్మళ్ళదొడ్డి గ్రామానికి చెందిన బాధితులు, స్థానిక మహిళలు ఈ పత్రిక సమావేశంలో పాల్గొన్నారు.

# మార్గశిర మాసం శుక్రవారం సందర్భంగా కొవ్వూరి రామచంద్రారెడ్డి శ్రీమతి లక్ష్మీకాంతం దంపతులు చేతులు మీదగా స్వాముల అన్నదానం



జనసముద్రం న్యూస్:బిక్కవోలు,డిసెంబర్:06 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి ఆలయం లో గత 15 సంవత్సరాలు గా కార్తీకమాసం లో మాలధారణ చేసిన స్వాములు కుఅన్నదానకార్యక్రమంనిర్వహించబడుతుంది.. 42వరోజు మాలధారణ చేసిన స్వాములుకి కొవ్వూరి రామచంద్రారెడ్డి శ్రీమతి లక్ష్మీకాంతం దంపతులు వారి కుమారుడు పవన్ సాయి కుమార్ రెడ్డి భిక్ష ఏర్పాటు చేశారు. ఈ అన్నదానం కార్యక్రమంలో సుమారు గా 120 మంది స్వాములు,
కొవ్వూరి రామచంద్రారెడ్డీ శ్రీమతి లక్ష్మీకాంతం దంపతులు వారి కుమారుడు పవన్ సాయి కుమార్ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, పాల్గొన్నారు..
ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ల రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతు ఈ అన్నదాతలు కు ఆ అయ్యప్పస్వామి వారి కరుణ కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని వారికి వారి కుటుంబ సభ్యులు కి ధన్యవాదాలు తెలియజేశారు.
అలాగే శ్రీ అయ్యప్పస్వామి వారి నూతన ఆలయం నిర్మాణం లో ఉందిఅని భక్తులు కమిటీ వారికి సహాయ సహకారాలు అందించి ఆలయ అభివృద్ధి కి సహకరించాలి అని కోరారు.....

# రామసేన సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి

గోకవరం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 06:
విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు ఆధ్వర్యంలో తంటికొండ వెళ్లే రహదారిలోని అరవపేట వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి రామసేన సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామసేన ఉపాధ్యక్షులు వరసాల ప్రసాద్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు
డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మాత్రమేన్నన్నారు. అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించి, ప్రపంచంలోనే మేధావిగా గుర్తింపు పొందారని కొనియాడారు .ఆయన అడుగుజాడల్లో నడుస్తూ,





ఆశయ సాధనలకు ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు. నేటికీ ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, డాక్టర్ వల్లూరి జగన్నాధ రావు శర్మ, కట్టా కళ్యాణ్, మందపాటి సతీష్ కుమార్, తోరం తేజ యువకులు, తదితరులు పాల్గొన్నారు..

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం పూలమాలతో ఘన నివాళులు..

జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ డిసెంబర్6:
ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఈ రోజు శెనిగరపు వెంకటేష్ మాట్లాడుతూ ఆయన ప్రధానాశయం.
ఆయన కృషి ఫలితంగానే ప్రపంచంలోనే కొత్తదైన రాజ్యాంగం రూపుదిద్దుకుంది.
అందుకనే ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాల కంటేభారతరాజ్యాంగంఉన్నతవిలువలుకలిగిందం టూ రాజ్యాంగం భారత ప్రభుత్వ వ్యవస్థ,రాష్ట్రాలు, రాష్ట్రాల నిర్మాణం,కేంద్ర రాష్ట్ర సంబంధాలు,కేంద్ర రాష్ట్రాల విధులు, అధికారాలు,స్థానిక సంస్థలు, ఎన్నికలు మొదలైన విషయాలను నిర్వచించింది.
పౌరులందరికీ సమాన హక్కులు,సామాజిక న్యాయం వర్తించేలా గొప్ప రాజ్యాంగాన్ని రచించి,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చివరి శ్వాస వరకు పోరాడిన సమసమాజ స్వాప్నికుడు, బహుజన



వర్గాల ఆశాజ్యోతి,దేశ ప్రజల పై చెరగని ముద్ర వేసి,చిరకాలం స్మరనీయుడైన భారత రాజ్యాంగ రూపశిల్పి,భారతరత్న డాక్టర్ శ్రీ భీమ్ రావ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడి విగ్రహనికి పూలమాలతో ఘన నివాళులు అర్పించారు.. జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శనిగర వెంకటేశ్. సీనియర్ కాంగ్రెస్ నాయకులు తంగళ్ళపల్లి కొమురయ్య.ఎల్కతుర్తి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్ కోతులనడుమ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రోళ్ల శ్రావణ్ కుమార్ ఇందిరానగర్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల రమేష్.అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు నేరెళ్ల దామోదర్ బి ఎస్ పి ప్రశాంత్. కాంగ్రెస్ నాయకులు ఎర్రోళ్ల రాజేష్ జీవన్ హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శనిగరపు సాహూ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల సత్వర పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు మంచి వేదిక

జనసముద్రం న్యూస్ రెంటచింతల డిసెంబర్ 6.
గ్రామీణ ప్రాంతాల్లో రైతులు పడుతున్న భూ సమస్యల సత్వర పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు మంచి వేదిక అని మండల ప్రత్యేక అధికారి ఎం. వెంకటరమణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో అధికారులు రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ 9 ఆర్జీలు రాగా వినతులు పరిష్కారాలు లాప్టాప్ లో అప్లోడ్ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ నగేష్,డిప్యూటీ తహసీల్దార్ బ్రహ్మయ్య, ఆర్ ఐ పల్లా రామకృష్ణ, వీఆర్వో పాపయ్య, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.




# డాక్టర్.బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా పామిడి జనసైనికులు ఆధ్వర్యంలో

## -ప్రభుత్వ ఆసుపత్రి నందు వృద్ధులకు, అల్పాహారం పంపిణీ చేశారు.



జనసముద్రం న్యూస్ డిసెంబర్ 6.
పామిడి పట్టణ సర్వజన ఆస్పత్రి లో జనసేన పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి, సందర్భంగా గర్భవతులు, బాలింతలు,పేషెంట్లకు మరియు వృద్ధులకు దాదాపుగా 250 మందికి పైగా ఉచితంగా ఇడ్లీ వడ చట్నీ పంపిణీ చేయడం జరిగినది అదేవిధంగా అభివృద్ధిలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు జనసేన పార్టీ ఎప్పుడు ముందుండి ప్రజలకు ఉపయోగపడే పనులు చేస్తారని చెప్పడం జరిగినది ఇందులో ప్రభుత్వ డాక్టర్, అలాగే ప్రభుత్వ టీచర్లు, ఎస్సీ ఎస్టీ మానిటరీ సభ్యులు సాకే గోవిందు, జనసేన పార్టీ నాయకులు కొట్టాల సూర్యనారాయణ, వడ్డే రాము, నక్కల రామాంజనేయులు, రాజు, షేక్షావలి, వీర ప్రతాప్, నాగరాజు, సిద్ధూ, నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# దుర్గి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిఎస్పి

జనసముద్రం న్యూస్, దుర్గి. డిసెంబర్ 6.
వార్షిక తనిఖీలో భాగంగా శుక్రవారం దుర్గి పోలీస్ స్టేషన్ ను గురజాల డిఎస్పి జగదీష్ తనిఖీ చేశారు. ముందుగా రికార్డులు పరిశీలించి పెండింగ్ కేసులను పరిష్కరించాలని ఎస్సై సుధీర్ కుమార్ కు సూచించారు. అదేవిధంగా పోలీస్ క్వార్టర్స్ ని పరిశీలించి పది క్వార్టర్స్ శిథిలావస్థకు చేరినట్లు గుర్తించామన్నారు. ఎస్సై నివాసం గృహం సక్రమంగా ఉందని చెప్పారు. 2022లో జంగమహేశ్వరపాడు కు చెందిన జల్ల హత్య కేసులు ఇంకా ఆరుగురిని పట్టుకోవాల్సి ఉందని వారిని త్వరలో పట్టుకొని కోర్టుకు హాజరపరచున్నట్లు చెప్పారు. అనంతరం సిబ్బందికి ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో



దుర్గి ఎస్సై సుధీర్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అత్యంత ఘనంగా ముగిసిన "ట్రూత్ వివేకామృతం విజయోత్సవ వేడుకలు






జనసముద్రం న్యూస్:
బిక్కవోలు,డిసెంబర్:06
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలబద్రపురం గ్రామంలోని స్థానిక ఎమ్మెస్సార్ ఫంక్షన్ హాల్ లో గత వారం రోజులుగా జరుగుతున్న "ట్రూత్ వివేకామృతం" విజయోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. శుక్రవారం నాడు ఈ వేడుకల ముగింపు సందర్భంగా మనలో ఉన్న ఆత్మ జ్యోతికి ప్రతీకగా దేదీప్యమానంగా ప్రకాశిస్తూ ఉన్న ఆకాశ దీపాలను ఏర్పాటు చేయడంతో గురువైన శ్రీ వివేకానంద గారు, సాధకులు ఈ వేడుకను ఎంతో వైభవంగా తిలకించారు. అందరిలోనూ ఆ ఓంకారమే దైవంగా ఆత్మగా నిజమైన నేనుగా ప్రకాశిస్తుందని గురువైన శ్రీ వివేకానంద గారు ప్రబోధించారు. బాలల కోసం ప్రత్యేకంగా గురువైన శ్రీ వివేకానంద గారు అనేక ఆధ్యాత్మిక విషయాల ను సమాజంలో ఎలా వ్యవహరించాలి అనే క్రమశిక్షణను పెద్దలపట్ల వినయాన్ని విధేయతను ఏ విధంగా కనబరచాలి అనే వాటిని చక్కగా వివరించారు.

# డా.బి.ఆర్.అంబేద్కర్ 68 వర్ధంతి కార్యక్రమంలో జై భీమ్ సంఘ నాయకులు సభ్యులు



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజవర్గంప్రతినిధి, ద్వారకాతిరుమల, డిసెంబర్ 6:
భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ జై భీమ్ సేవా సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ గారి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు,
ఈ కార్యక్రమంలో ఎస్సీ. ఎస్టి. బీసీ. బహుజన సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ కొండా రమేష్ మరియు జిల్లా ఎస్సీ ఎస్టీబీసీ బహుజన సంక్షేమ సంఘం వైస్ ప్రెసిడెంట్ తాడేపల్లి రమేష్ మరియు జై భీమ్ సేవా సంఘం కోశాధికారి ఉర్ల శీను కార్యదర్శి లక్ష్మణరావు వైస్ ప్రెసిడెంట్ పొంగులేటి నాగేశ్వరరావు అందుగుల రాములు పెనుమాల శ్రీను పూర్ణ అందుగుల వీర్రాజు పెనుమాల ఈసు మరియు డాక్టర్ సునీల్ బాబు, లక్క బత్తుల అనిలు, జై భీమ్ సేవా సంఘం నాయకులు ద్వారకా తిరుమల ఎస్సీ ఎస్టీ సంఘ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



## శ్రీ వల్లి దేవసేన సమేతసుబ్రహ్మణ్యేశ్వర స్వామివారిషష్టి ఉత్సవాలు

(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి)
ద్వారకాతిరుమల, డిసెంబర్ 6:
ద్వారకా తిరుమల చిన్న వెంకన్న స్వామివారి దత్తత దేవాలయమైన శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయం వద్ద శుక్రవారం ఉదయం స్వామివారికి నిత్యభిషేకము, అమ్మవారికి కుంకుమార్చన, బలిహరణ, కార్యక్రమాలను ఆలయ అర్చకులు రాము నిర్వహించారు. వేకువజాము నుండే భక్తులు పాల్గొని పూజలు నిర్వహించుకుని స్వామివారికి అభిషేకాలు చేసుకున్నారు. సాయంత్రం 6:30 గంటలకు ప్రత్యేక పలకపై స్వామి అమ్మవారి ఉంచి మేళతాళాలు మంగళ వాయిద్యాలు నడుమ వైభవముగా గ్రామోత్సవం



నిర్వహించారు. భక్తులు స్వామి వారికి టెంకాయలు సమర్పించి హారతులు అందుకున్నారు.

## జమ్మికుంట బ్రిడ్జి వద్ద బైక్ అదుపు తప్పి బోల్తా తలకు తీవ్ర గాయాలు



జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట పట్టణం లో బ్రిడ్జి వద్ద గట్టు సతీష్ అనే వ్యక్తి శుక్రవారం రాత్రి బైక్ అదుపు తప్పి బోల్తా పడడంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన వ్యక్తి జమ్మికుంట పట్టణం కొత్తపల్లి గ్రామానికి చెందిన గట్టు సతీష్ (37 )సంవత్సరాలు. పరిస్థితి విషమంగా ఉండడంతో హుటాహుటిన 108 వాహనంలో హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ కి తరలించగా మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్ హాస్పిటల్ కు తరలించారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ఎండి.షానూర్ బాబా

యాదాద్రి భువనగిరి జిల్లా
,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ డిసెంబర్.06
భువనగిరి పట్టణంలో భారతరత్న,రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా.వారితో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్.కాజా ఫస్యుద్దీన్,
జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,సీనియర్ జర్నలిస్టు కొడారి వెంకటేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు జి శ్రీనివాస్,గడ్డం సత్యనారాయణ,ఎండి.అక్బర్ తదితరులు



పాల్గొన్నారు.

## ఏ బి సి డి వర్గీకరణ సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతాం
## ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పోలే రాజు మాదిగ

వెల్దండ,డిసెంబర్,07(జనసముద్రం న్యూస్)
సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ ఏబిసిడి వర్గీకరణ చేయా లని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పోలే రాజు మాదిగ అన్నారు. శుక్ర వారం మండల కేంద్రంలోని గిరిజన భవ నంలో పోలే రాజు మాదిగ అధ్యక్షతన మాదిగ కులస్తుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయ కులు మబ్బు సాయిలు పోలేరాజు రామస్వా మి మాట్లాడారు.. ఏబి సిడి వర్గీకరణ సాధానే ధ్యేయంగా ముందు కు సాగుతామని అన్నారు. త్వర లోనే కల్వకుర్తి లో మాదిగ కులస్తు లతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడిలకు లొంగ కుండా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఏబిసిడి వర్గీక రణను అమలు చేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా



అందరికీ న్యాయం జరు గుతుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జంగయ్య మబ్బు రామరాజు జంగయ్య వెంకటయ్య హరికృష్ణ అశోక్ వెంకటయ్య నాగేష్ రామస్వామి పుల్ల య్య అంజయ్య చంద్రశేఖర్ మల్లేష్ తదిత రులు పాల్గొన్నారు.

## డా.బి ఆర్ అంబేద్కర్ కు నివాళులర్పించిన బిఆర్ఎస్
## జిల్లా నాయకులు డా.ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.06
,భువనగిరి నియోజకవర్గం ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా,,ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ అణగారిన పీడిత ప్రజల జీవితాలను మార్చడానికి తన కుటుంబాన్ని తన ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా కృషి చేసిన మహనీయుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. లొంగని ఆత్మగౌరవ పోరాటం తాకట్టు పడని తిరుగుబాటు అనితర సాధ్యమైన మహోత్తర త్యాగం కోట్లాది గుడిసెల్లో నిరంతరం వెలిగే జ్ఞాన దీపం బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమానికి గంజి సందీప్,పండుగ కిరణ్,ఎస్.కె యాకూబ్,ఎస్.కె హైమద్,ఉడుత రాజు,ఎడ్ల వెంకటేష్,పల్లెపాటి హరిశంకర్,పల్లెపాటి స్వామి,పల్లెపాటి బాలరాజ్,రాంపల్లి సుధాకర్,తాజ్పూర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అడవులను నరికితే కఠిన చర్యలు

జనసముద్రం న్యూస్ భీమారం:
అడవులను నరికిన వన్యప్రాణులను వేటాడిన కఠిన చర్యలు తప్పని భీమారం అటవీశాఖ డిప్యూటీ రేంజర్ జి సుధాకర్ అన్నారు శుక్రవారం రోజున మద్ది కల్ అంకుశ పూర్ గ్రామాల్లో అటవీ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా డిప్యూటీ ఎఫ్ఆర్ఓ జి సుధాకర్ మాట్లాడుతూ కొత్తగా అడవులను నరకడం వన్యప్రాణులను వేటాడడం చట్టరీత్యా నేరంఅన్నారు ఎవరైనా




నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు సతీష్ అంజిత్ శివకుమార్ భాను పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబంలో మెరిసిన ముత్యం
## పట్టుదలతో చదివి జూనియర్ లెక్చరర్ ఉద్యోగం సాధించిన గిరిజన బిడ్డ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 6
మానుకోట జిల్లా, వేమునూరు గ్రామం రాయికుంట తండాకు చెందిన ధరావత్ మంగ్తియా, గంగ్లి దంపతుల కుమారుడు ధరావత్ శ్రవణ్ కుమార్ ఇటీవల టీజీపీఎస్సీ ప్రకటించిన జూనియర్ లెక్చరర్ పరీక్ష ఫలితాలలో జూనియర్ లెక్చరర్ (తెలుగు) ఉద్యోగం సాధించారు. ప్రస్తుతం ఇతను కేంద్రీయ విశ్వవిద్యాలయం హైదరాబాద్ వారు నిర్వహించిన పీహెచ్డీ ఎంట్రన్స్ పరీక్షలలో 33వ ర్యాంకు సాధించి ఇంటర్వ్యూకు సన్నద్ధమవుతున్నారు. కడు బీదరికంలో పుట్టిన ధరావత్ శ్రవణ్ కుమార్ చిన్న వయసులోనే తల్లిని కోల్పోయాడు. తాపీ పనికి వెళ్లి పుస్తకాలు కొనుక్కొని ప్రాథమికోన్నత పాఠశాల వేమునూరులో ప్రాథమిక విద్యను గురువుల ప్రోత్సాహంతో పూర్తి చేశారు.
చిన్నతనంలోనే ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ కుటుంబ బాధ్యతను కూడా భుజాన వేసుకొని తన అక్క పెళ్లి కోసం ఒక సంవత్సరం జీతం ఉండి తన కుటుంబ సభ్యులకు ఆర్థికంగా అండగా నిలిచాడు.



ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ అతనికి చదువు పట్ల ఆసక్తి ఏమాత్రం తగ్గలేదు. హనుమకొండలో తన పదవ తరగతి పూర్తి చేసి, తర్వాత అశోక్ నగర్ జూనియర్ గురుకుల కళాశాలలో తన ఇంటర్మీడియట్ పూర్తి చేశాడు. అనంతరం మరిపెడ డిగ్రీ గురుకుల కళాశాలలో డిగ్రీ పూర్తి చేశాడు. ఇదే క్రమంలోఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహించిన పీజీ ఎంట్రెన్స్ రాసి 11వ ర్యాంక్ సాధించి ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ల ప్రోత్సాహంతో ఎంఏ (తెలుగు)లో ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాడు ఈయన ఒకవైపు చదువు కొనసాగిస్తునే మరోవైపు సాహిత్యం వైపు అడుగులు వేసి "కేసుల అనే బంజారా కథల సంకలనంలో చెదిరిన ఆశ" అనే కథను కూడా రాశారు. ఇంతటితో ఆగకుండా యుజిసి నెట్, టీజీ సెట్ అర్హత సాధించి తన ప్రతిభను కనబరిచారు. మారుమూల గిరిజన తండాలో పుట్టి,కడు బీదరికంలో పెరిగి ఉన్నత ప్రభుత్వ ఉద్యోగం సాధించిన "మట్టిలో మాణిక్యం ధరావత్ శ్రవణ్ కుమార్"ఎంతోమందికిస్ఫూర్తిదాయకంగా నిలిచాడు. ఇతని విద్యాభ్యాసం మొత్తం ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే కొనసాగించడం గమనార్హం. మరి కొద్ది రోజులలో ఇతను సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఉద్యోగ నియామకపత్రం అందుకోబోతున్నారు. పేదరికాన్ని, కష్టాలను జయించి ఇంత గొప్ప విజయం సాధించినందుకు ఇతని గురువులు, మిత్రులు, కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## మహబూబాబాద్ లో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 6
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం ఉదయం మహబూబాబాద్ జిల్లా రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సునీత రావు పిలుపుమేరకు శుక్రవారం మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ఆదేశాల మేరకు. డిసిసి అధ్యక్షులు భరత్ చంద్రారెడ్డి ఆదేశాల మేరకు. మహబూబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నునావత్ రాధాగిరి ఆదేశాల మేరకు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి తెలంగాణ రాష్ట్ర పరిపాలన ఒక సంవత్సరం పూర్తి అయిన శుభ సందర్భంగా మహబూబాద్ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి చెన్నూరు విజయలక్ష్మి,



ఆధ్వర్యంలో మహబూబాద్ జిల్లాలో ముఖ్యమంత్రి చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మొహబ్బత్ మండల అధ్యక్షురాలు బాతుక స్వర్ణలత జిల్లా ఉపాధ్యక్షురాలు కొండపల్లి లక్ష్మి, జిల్లా కార్యదర్శి



సరస్వతి, సీనియర్ నాయకురాలు సత్య మనోరమ, మాజీ హార్డ్ కౌన్సిలర్ భూక్య లక్ష్మి, భూక్య పద్మ, దేవి, పద్మ, పున్నబోయిన మాధవి, మరియు మహిళా కాంగ్రెస్ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అంబేద్కర్ గారి పేరును అంబేద్కర్ భారత్ దేశంగా పిలవాలి

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 6
మహబుబాబాద్ పట్టణ పరిధిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమంలో పెరుగు కుమార్ వంకాయలపాటి చిరంజీవి డిమాండ్
నేడు భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సభను భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ దళిత హక్కుల పోరాట సమితి డిహెచ్పిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిర్వహించారు
ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి



వంకాయలపాటి చిరంజీవి మాట్లాడుతూ
భారతదేశాన్ని అంబేద్కర్ భారతదేశంగా పేరు పేరు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు ప్రపంచంలో అంబేద్కర్ ని మించిన నాయకుడు లేదని కొనియాడారు కులమతాలు తారతన్యం లేకుండా సమాజంలో ప్రజలందరూ కలిసి ఉండాలని అంబేద్కర్ పిలుపునిచ్చారన్నారు అంబేద్కర్ గారు అంటే ఒక పేరు కాదు ఒక బ్రాండ్ అని కొనియాడారు ఈ దేశంలో ప్రజలు తమ జీవనం సాగిస్తున్నారంటే దాని వెనుక అంబేద్కర్ కృషి తినలేనిది అని కొనియాడారు
ఈ కార్యక్రమంలో రేషపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న చొప్పరి శేఖర్ జలగం ప్రవీణ్ కూరాకుల పాల్ ఎండి మహమూద్ డి రమేష్ మల్లికార్జున్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ప్లాంటు పోరంబోస్తవ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు

దామరచర్ల మండలం.డిసెంబర్ 6.
(జనసముద్రం న్యూస్):
దామరచర్ల మండల పరిధిలోని వీర్లపాలెం లో నెలకొల్పబడిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ తెలంగాణముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డిప్రారంభించాను న్నారు,ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించడానికి ఇరిగేషన్ శాఖ మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ను సందర్శించారు,వారికి స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ ఘన స్వాగతం పలికారు,యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ సందర్శన అనంతరం మంత్రులు



మాట్లాడుతూ ఒక సంవత్సర పరిపాలన పూర్తి చేసుకున్న కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ విజయోత్సవాలు చేసుకుంటున్నారని సంక్షేమం అభివృద్ధి సామాజిక న్యాయం నినాదంతో ముందుకు కొనసాగుతున్నామని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం డెవలప్మెంట్ వెల్ఫేర్ ఇంక్లూజివ్ తో సోషల్ జస్టిస్ మా మూల సిద్ధాంతాలు అని దీని ప్రకారమే ఒక సంవత్సర పరిపాలన కొనసాగిందని అదే పద్ధతిలో మరో నాలుగు సంవత్సరాల పరిపాలన కొనసాగించబోతున్నామని ఒక సంవత్సర కాలం పూర్తి చేసుకోవడంలో భాగంగానే 800 మెగావాట్ల యాదాద్రి పవర్ ప్లాంట్ ను మిర్యాలగూడ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి ప్రారంభించడం సంతోషకరమనిఇదిజిల్లా చరిత్రలో నిలబడుతుందని అన్నారు,ఉమ్మడి నల్లగొండ జిల్లా ఈ సంవత్సర కాలంలో ఇరిగేషన్ మరియు విద్యుత్ రంగంలో ఎంతో అభివృద్ధి సాధించిందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలోప్లాంట్అధికారులు,పోలీస్అధికారులు ,నియోజకవర్గకాంగ్రెస్పార్టీ నాయకులు, మండలనాయకులు,కార్యకర్తలు,బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## మండల అభివృద్ధి స్థానిక సమస్యల పరిష్కారం కొరకు నాయకులు చొరవ తీసుకోవాలి
## సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాలోత్ వినోద్ నాయక్..

దామరచర్ల మండలం.డిసెంబర్ 6.
(జనసముద్రం న్యూస్):
మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు,ఇట్టి సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాలోతు వినోద్ నాయక్ మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్రంలో నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ విద్యుత్ పవర్ ప్లాంట్ యూనిట్ – 2 ప్రారంభానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన తో ఈ ప్రాంత ప్రజల ఎంతో ఆశతో అభివృద్ధి కోసం నిధులు విడుదల చేస్తారని ఆశాజనకంగా ఎదురుచూస్తున్నారని కావున మండలానికి కావలసిన అభివృద్ధి కొరకు సుమారు ప్రతి గ్రామ పంచాయతీకి కనీసం 30 లక్షల రూపాయలు ప్రకటించే విధంగా మరియు యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ సిఎస్ఎస్ఆర్ బాధిత గ్రామాలుగా నరసాపురం,తిమ్మాపురం,పుట్టలగడ్డ



గ్రామాలను తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణం కొరకు భూములు ప్రభుత్వ,అటవీ, పట్టా,కబ్జా లో కోల్పోయిన వారందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని అన్నారు,మండలంలో పెండింగ్లో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ పనులు స్థానిక సమస్యలను కూడా పరిష్కారం అయ్యే విధంగా స్థానిక ఎమ్మెల్యే,ఎంపీ,మంత్రులు ముఖ్యమంత్రికి విన్నవించి ఈ యొక్క మండలాన్ని అభివృద్ధి ఫలితంగా వైపు నడిపించే విధంగా ప్రయత్నం చేయాలని మండల సిపిఎం పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నామని అన్నారు,అలాగే గతంలో అనేక మార్లు మంత్రులు,ఉప ముఖ్యమంత్రి పర్యటన చేసినప్పటికీ మండలానికి,నియోజకవర్గానికి ఒక్క రూపాయి అభివృద్ధి పనులు జరగలేదని కాబట్టి స్వయంగా ముఖ్యమంత్రి ఈ ప్రాంతానికి వస్తున్న సందర్భంగా ఈ యొక్క ప్రాంత అభివృద్ధికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి స్థానిక సమస్యలు పరిష్కారం మరియు అభివృద్ధి పనులకు నిధులు విడుదల అయ్యే విధంగా కృషి చేయాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాపా నాయక్,ఎర్ర నాయక్,కోటిరెడ్డి,ఖాజామొహిద్దిన్,దయానంద్,సుభాని,చంద్రకళ,శ్రీను,వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంద కొమురమ్మ నగర్ లూయీ బ్రెయిలీ కాలనిలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ డిసెంబర్ 6
మహబూబాబాద్ ఎం ఎస్ పి & వి హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని 26 వార్డు మంద లికొమురమ్మ నగర్ కాలని, లూయీ బ్రెయిలీ కాలనీల లో డా,బి ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా ఎం ఎస్ పి జాతీయ నాయకులు గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ ఘనంగా నివాళులు అర్పించారు, అనంతరం మాట్లాడుతూ
డా, బి.ఆర్ అంబేద్కర్ ప్రాణం ఉన్న జీవులకే కాదు,కడుపులో ఉన్న పసిపాప కూడా హక్కులు కల్పించిన మహనీయులు మన అంబేద్కర్ , భారత రాజ్యాంగాన్ని రచించి దేశంలో అన్ని వర్గాల వారికి హక్కులు కల్పించారు, అంబేద్కర్ పుట్టకపోతే మానవ హక్కులన్నిటిని కూడా కొంతమంది



దుర్మార్గుల చేతుల్లో బందీగా ఉండేది, భారత రాజ్యాంగాన్ని రచించి మానవ హక్కులన్నిటిని కల్పించిన గొప్ప మహా మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంబేద్కర్ ని నిరంతరం అధ్యయనం చేయడం వల్ల ప్రపంచ జ్ఞానాన్ని అర్థం చేసుకొని ఈ మానవాళికి మనగడ దారి చూపించిన గొప్ప వ్యక్తి డా, అంబేద్కర్ అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంఎంఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుక ఎం ఎస్ పి మహిళా జిల్లా అధ్యక్షురాలు లిఎండి రజియా వి హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు అబ్బూరి వినోద్ రెడ్డి, చలగోల వెంకన్న వి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు ఎండి పాషా ,ఎం ఎస్ పి జిల్లా ప్రచార కార్యదర్శి కంది పాటి బిక్షపతి, జిల్లా నాయకులు ఈదురు సైదులు,MSP మహిళా జిల్లా అధికార ప్రతినిధి బోడ సుమిత్ర,ఎంఎంఎస్ జిల్లా అధికార ప్రతినిధి మంద సావిత్రి,జిల్లా సీనియర్ నాయకురాలురామరాజు పద్మ,జిల్లా ఉపాధ్యక్షురాలు కోళ్ల చంద్రకళ,తప్పెట్ల సౌమ్య వి హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు జెర్రిపోతుల నారాయణ, చెడుపాక ఉప్పలయ్య,ధొంతువెంకన్న,గుర్రం ప్రభాకర్,శ్రావణ్, చంద్రశేఖర్,రేణుక,నాన్కుమంగమ్మ,లలితతదితరు లు పాల్గొన్నారు,

# భారత దేశ నవ నిర్మాత. డాక్టర్. బాబా సాహెబ్ అంబేద్కర్.

## బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి. ముంజాల రాజేందర్ గౌడ్

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 6
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బీసీ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే వారసుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఓటు ద్వారానే రాజ్యాధికారం సాధించాలి. దాని ద్వారా విద్య వైద్య ఆర్థిక సాంఘిక రాజకీయ అన్నిటిని కూడా సాధించవచ్చు అని చెప్పిన మహానియుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్ గౌడ్ మరియు తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు, బీసీ రాజ్యాధికార సమితి,గౌరవ ఆధ్యక్షులు జేరిపోతుల వెంకన్న గౌడ్, జిల్లా కార్యదర్శి మారబోయిన వీరన్న,



మరిపెడ మండల అధ్యక్షులు సామకూరి కృష్ణయ్య గౌడ్, పమ్మి ప్రతాప్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి)
ప్రపంచ మేధావి, నవభారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమం అంబేద్కర్ జయంతోత్సవ కమిటీ చైర్మన్ కాళిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో హుజరాబాద్ లో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి గందే రాధికశ్రీనివాస్అంబేద్కర్విగ్రహానికిపూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు.
అనంతరంగందే రాదిక మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ తన బాల్యంలో కులవివక్ష ను ఎదుర్కొని తర్వాత దాని నిర్మూలనకు కృషిచేసి అణగారిన వర్గాల ప్రజలందరికీ హక్కులు, స్వేచ్ఛ , సమానత్వం, మహిళా హక్కులు మొదలైన వాటిని రాజ్యాంగంలో పొందుపరిచి పేద ప్రజలకు అండగా నిలిచారు. సమాజంలో అన్ని వర్గాల ,కులాల ,మతాల ప్రజలందరికీ హక్కులు కల్పించి నవభారత నిర్మాణానికి పునాదులు వేశారన్నారు. ప్రపంచం గర్వపడేలా రాజ్యాంగాన్ని రచించి లౌకిక, సామ్యవాద,ప్రజాస్వామ్య భావాలను పొందుపర్చారు, ఆయన ఆశయాలను కొనసాగించడమే అంబేద్కర్ కు మన అర్పించే నిజమైన నివాళి అవుతుందని కొనియాడారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, హుజురాబాద్



మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గూడూరు రాజేశ్వరి స్వామి రెడ్డి, హనుమాన్ దేవస్థానం చైర్మన్ కొలిపాక శంకర్, జయన్న పౌండేషన్ చైర్మన్ గుడిపాటి జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ డిపార్ట్మెంట్ తిప్పారపు సంపత్, జ్యోతిరావు పూలే జయంతి కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్ పటేల్ , హుజురాబాద్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లూరి రాహుల్, ప్రజా సంఘాల నాయకులు చందుపట్ల జనార్ధన్, వేల్పుల రత్నం, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రం, ఎర్ర శ్రీధర్ , మారేపల్లి



శ్రీనివాస్, తునికి వసంత్, వేల్పుల ప్రభాకర్, సందేల వెంకన్న, కాంగ్రెస్ నాయకులు కాజీపేట శ్రీనివాస్, సొల్లు బాబు, సొల్లు సునీత, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వేముల పుష్పలత , తిరుమల, కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు లావణ్య, మైనార్టీ నాయకురాలు కరిమ, కొలిపాక సమ్మయ్య, ఇల్లందుల సమ్మయ్య, తునికి సమ్మయ్య, బత్తుల రాజలింగం బొడ్డు ఐలయ్య, నాగుల సత్యం గౌడ్, మైనార్టీ నాయకులు ఖలీల్, మారేపల్లి సంజీవరావు, ఎర్ర రాజకుమార్, దాట్ల ప్రభాకర్ , ఆకునూరి అచ్యుత్, తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ బిఆర్.అంబేద్కర్ స్ఫూర్తితో భారత రాజ్యాంగన్ని కాపాడుకుందాం

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.06,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భువనగిరిలోని స్థానిక సుందరయ్య భవన్లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 68 వర్ధంతి సందర్భంగా మనువాదుల నుండి,మతోన్మాదుల నుండి భారత రాజ్యాంగాన్ని కాపాడు కుందామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష,ప్రధానకార్యదర్శులుబొల్లుయాదగిరి,కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు.స్వాత్రంత్రం వచ్చి 76 ఏండ్లు దాటినా నేటికీ రాజ్యంగా ఫలాలు దళిత,గిరిజిన,పేదలకు సరిగా అందడం లేదని అన్నారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగాన్ని ప్రైవేట్ శక్తులకు కారు చౌకగా అమ్మేసి రిజర్వేషన్ లేకుండా చేస్తుందని అన్నారు.ఇప్పటికైనా ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్స్ కల్పించాలని దానికోసం అన్ని వర్గాల ప్రజలు



ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.దేశంలో బిజెపి పాలనలో దళితులపైన దాడులు అత్యాచారాలు పెరిగి పోయాయాని ఆవేదనా వ్యక్తం చేశారు.ఈ దాడులకు వ్యతిరేకంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లల పెంటయ్య,గంగాదేవి సైదులు,జిల్లా సహాయ కార్యదర్శులు సిరిపంగి స్వామి,గుంటోజి శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ హెడ్ పోస్ట్ ఆఫీస్ లో ఘనంగా మహాపరినిర్వాన్ దివాస్

(జనసముద్రం న్యూస్,కరీంనగర్ ప్రతినిధి)
డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 68వ మహాపరినిర్వాణదినోత్సవాన్నిపురస్కరిం చుకొని హుజురాబాద్ హెడ్ పోస్ట్ ఆఫీస్ లో ఘనంగా నివాళి అర్పించారు.



ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనటువంటి అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యు.మహేందర్ మాట్లాడుతూ 77 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో ఇప్పటికి అసమానతలు ,పేదరికం, నిరుద్యోగం, ఆకలికేకలు, కుల వివక్ష ఉన్నాయన్నారు. పాలకవర్గాలు వారి యొక్క కుల, మత ,ప్రాంత రాజకీయాలను అడ్డుపెట్టుకొని అభివృద్ధి చేయడం లేదని విమర్శించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ఖచ్చితంగా అమలు చేసినప్పుడు బడుగు, బలహీన , మైనారిటీ మరియు అగ్రవర్ణ పేదలకు న్యాయం జరుగుతుందని, పాలకులు తమ పార్టీల ఎజెండాలను పక్కకు పెట్టి దేశ మరియు పౌర అభివృద్ధికి తొడ్పాడే విదముగా పరిపాలన సాగించాలని, ప్రతి పౌరుడు తన కర్తవ్యాన్ని కచ్చితంగా నిర్వర్తించడమే నిజమైన దేశభక్తి అని తెలుపుతూ, డ్డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలనీ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ పోస్ట్ మాస్టర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్, ఎస్సీ ఎస్టీ డివిజన్ సెక్రెటరీ యం శ్రీనివాస్, ప్రెసిడెంట్ తిరుపతి నాయక్, పోస్టల్ స్టాఫ్ సందీప్, శివం సింగ్, హరీష్, స్వామి, సతీష్,శివాజీ, రాజేష్, రాము, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# సమసమాజ దార్శనికుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి)
శుక్రవారం రోజు అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ పట్టణ దళిత మోర్చా అధ్యక్షులు బోరగాల సారయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళు లు అర్పించటం జరిగింది.. ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, మాజీ సర్పంచ్ పోతుల సంజీవయ్య, ప్రధాన కార్యదర్శి వోడ్నాల విజయ్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు రావుల వేణు, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, నరాల రాజశేఖర్, పట్టణ ఉపాధ్యక్షులు యాంసాని శశిధర్, పదారీ కొమురయ్య , యాళ్ల సంజీవ రెడ్డి, పట్టణ ఓ బి సి మోర్చా అధ్యక్షులు గంట సంపత్ బూత్ అధ్యక్షులు మునిగంటి నాగరాజ్ ,దేవేంద్ర, రాపాక రాజు, కుసుమ సమ్మయ్య ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనటం జరిగింది..

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పొట్టోల శ్యామ్ గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.06,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ పోచంపల్లి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సామ మధుసూదన్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొనినూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ బద్దం వాసుదేవా రెడ్డి పాల్గొన్నారు.



# బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించిన మండల నాయకులు



దామరచర్ల మండలం.డిసెంబర్ 6.(జనసముద్రం న్యూస్):
మండల కేంద్రంలో పలు పార్టీల నాయకుల ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు,అనంతరం మండల నాయకులు మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం సామాజిక న్యాయం కోసం పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడినది డాక్టర్ అంబేద్కర్ అని వారి ఆలోచన విధానం రాజ్యాంగ రిజర్వేషన్ ఫలాలను అన్ని కులాలకు సమానంగా పంచాలన్న వారి ఆశయాన్ని ప్రతి ఒక్కరూ పాటించి వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు,ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,ఎంఆర్ పిఎస్ నాయకులు,గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.06,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భువనగిరిలోని శ్రీ సాయి కన్వెన్షన్ లో రాజాపేట మండలం మాజీ జేపీటీసీ చామకూర గోపాల్ కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్,వెంకట్రామ్ రెడ్డి,తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్'సన్నాహక సమావేశం





జన సముద్రం న్యూస్ జైపూర్: ఈనెల 7న గ్రామస్థాయి నుండి ప్రారంభం కానున్న సీఎం కప్ క్రీడా పోటీలకు సంబంధించిన సన్నాహక సమావేశం జైపూర్ తహసిల్దార్ ఆఫీస్ లో నిర్వహించారు.
ఈ సమావేశంలో ఒలంపిక్ అసోసియేషన్ క్రీడా సంఘాల బాధ్యులు వ్యాయామ ఉపాధ్యాయులు హాజరయ్యారు ప్రజా పాలన విజయోత్సవ లలో భాగంగా పోటీలు నిర్వహిస్తున్నట్టు కాబట్టి పోటీలను విజయవంతం చేయాలని జైపూర్ మండలంలోని పీడీలకు పి టిలకుసూచించారు ఈ సమావేశంలో జైపూర్ ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ తహసిల్దార్ వనజ రెడ్డి మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపు రావుజైపూర్ ఎస్సై శ్రీధర్జైపూర్ మండల విద్యాధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మృతి పూర్ణపు రాజారావు మృతి

జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ డిసెంబర్ 6
మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు డాక్టర్ పూర్ణపు రాజారాం అనారోగ్యంతో మృతి చెందారు. ఈయన గతంలో ఆర్ఎంపి వైద్యునిగా పని చేశారు. అలాగే ఎమ్మార్పీఎస్ లో వివిధ హెూదాలలో పనిచేసి గుర్తింపు పొందారు. అలాగే జిల్లా రాష్ట్ర స్థాయిలో జరిగిన అనేక ఉద్యమాలలో డాక్టర్ పూర్ణపు రాజారాం పాల్గొన్నారు. అతని మృతిపై ఎమ్మార్పీఎస్ చెన్నారం మండల నాయకులు కార్యకర్తలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.



# చౌటుప్పల్ లో జరిగే సిపిఎం బహిరంగ సభను జయప్రదం చేయండి

## రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి




యాదాద్రి భువనగిరి జిల్లా
డిసెంబర్.06,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ లోని సిపిఎం పార్టీ ఆఫీస్ ముందు బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్స్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి మాట్లాడుతూ ఈనెల 15న చౌటుప్పల్ లో జరుగు సిపిఎం బహిరంగ సభను జయప్రదం చేయగలరని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ నెల 15,16,17 తేదీలలో చౌటుప్పల్ పట్టణంలో జరుగు సిపిఎం జిల్లా 3వ మహాసభల సందర్భంగా 15న చౌటుప్పల్ బస్టాండ్ పక్కన గొప్ప బహిరంగ సభ - జన జాతర నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఇట్టి బహిరంగ సభకు మండలంలోని పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని అన్నారు.ఈ బహిరంగ సభకు ముఖ్యఅతిథులుగా సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు,రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు,రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి లు హాజరై సభలో మాట్లాడుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,కార్యదర్శివర్గ సభ్యులు కందాడి దేవేందర్ రెడ్డి,ఓవల్ దాస్ సతీష్,నాయకులు మంద కిరణ్ కుమార్,ఓవల్ దాస్ హరికృష్ణ,శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram